కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 26, జూన్ 2026 — 16 పేజీలు



2లో

ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి



కరీంనగర్

క్రైమ్, ప్రభాతవార్త: కరీంనగర్ అర్బన్ ప్రాహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ గుండెటి రాము (42) పై ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణల కింద అవినీతి నిరోధక శాఖ అధికారులు కేసు నమోదు చేశారు. గతంలో వేములవాడ ఎక్సైజ్ స్టేషన్ ఎస్ హెచ్ఓగా విధులు నిర్వహించిన ఆయన అధికార దుర్వినియోగానికి పాల్పడి అక్రమ మార్గాల్లో పెద్ద ఎత్తున ఆస్తులు కూడబెట్టారనే నమ్మదగిన సమాచారంతో ఈ నెల 24న ఏసీబీ అధికారులు ఈ కేసును నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఏడాది మార్చి 17న నమోదైన కేసు ఆధారంగా జగిత్యాలలోని భవానీ నగర్‌లో ఉన్న ఆయన అద్దె ఇంట్లో అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో నిందితుడి ఎస్‌బీఐ ఖాతాలో రూ. 29,88,317 నగదు, ఆయన తండ్రి యూబీఐ ఖాతాలో రూ. 16,77,978 బ్యాంక్ నిల్వలు ఉన్నట్లు గుర్తించారు.

2లో

ఆదాయానికి మించి ఆస్తులు

ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రాముపై మరో కేసు నమోదు

రూ. 87.44 లక్షల అక్రమాస్తులు లభ్యం..

భారీగా నగదు, ప్లాట్లు గుర్తించిన ఏసీబీ అధికారులు

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

కలెక్టరేట్ నుండి పోలీస్ పరేడ్ గ్రౌండ్ వరకు భారీ ర్యాలీ.. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం



కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త : అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని, తెలంగాణ ఈగల్ ఫోర్స్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఖియాంటీ డ్రగ్ అవేర్నెస్ వీక్ఖి కార్యక్రమాలు కరీంనగర్లో ఉత్సాహంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, ఇతర ప్రభుత్వ విభాగాల సమన్వయంతో నగరంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు.



2లో

ముఖం మొగులుకే...

వానమ్మ... వానమ్మ.. ఒకసారి వచ్చి పోవమ్మా

ప్రభాత వార్త కోనరావుపేట ఆది నుంచి అన్న దాతకు ఆకాశానికి సంబంధం ఉంది. ఎందుకంటే రైతన్న విత్తనం వేసే ముందు విత్తనం వేసిన తర్వాత కూడా అన్నదాత ఆకాశాన్ని తలెత్తి చూస్తాడు. తొలకరి జల్లు పులకరింపు జరిగితే విత్తినం విత్తనాలు ఆకాశాన్ని చూస్తున్న అన్నదాత మొలకెత్తి పుడమి పులకరిస్తుందేమోనని అన్నదాత ఆశతో చూస్తాడు. రోహిణి కార్తి ప్రారంభం కాగానే రైతులు పత్తి విత్తనాలు విత్తడం ప్రారంభించారు. ప్రతి రైతు తొలకరి జల్లులు కురుస్తాయి విత్తిన విత్తనం మొలకెత్తి అంకురమై ఆవిర్భవిస్తుందన్న ఆశతో పత్తి విత్తనాలు 90శాతం రైతులు నాటారు.ఆకాశాన్ని చూస్తున్న అన్నదాత :అన్నదాత పత్తి విత్తనమైతే విత్తాడు కాని.. తొలకరి జల్లుల జాడ కరువైంది. మే 25 న రోహిణి కార్తి ప్రారంభం కాగానే అత్యధిక ధర కలిగిన పత్తి విత్తనాలు తెచ్చి రైతు విత్తనం విత్తాడు. కాని గత 25 రోజులుగా ఒక్క చినుకు జాడ లేదు. దాంతో విత్తిన విత్తనం మొలకెత్తు తుందా లేదా అన్న మీమాంసలో ప్రతి రోజు మొగులుకు మొకం బెట్టి చూస్తున్నాడు రైతు.

- విత్తనం పడింది... చినుకుల జాడేది...?
- ఎల్‌నినోతో రుతు పవనాల ఆలస్యం..
- మురిపించి పోతున్న వరుణుడు..

వానమ్మ... వానమ్మ..

ఒకసారి వచ్చి పోవమ్మా.
విత్తనం పడింది... చినుకుల జాడేది...?
ఎల్‌నినోతో రుతు పవనాల ఆలస్యం..
మురిపించి పోతున్న వరుణుడు..



ప్రభాత వార్త కోనరావుపేట ఆది నుంచి అన్న దాతకు ఆకాశానికి సంబంధం ఉంది. ఎందుకంటే రైతన్న విత్తనం వేసే ముందు విత్తనం వేసిన తర్వాత కూడా అన్నదాత ఆకాశాన్ని తలెత్తి చూస్తాడు. తొలకరి జల్లు పులకరింపు జరిగితే విత్తినం విత్తనాలు ఆకాశాన్ని చూస్తున్న అన్నదాత మొలకెత్తి పుడమి పులకరిస్తుందేమోనని అన్నదాత ఆశతో చూస్తాడు. రోహిణి కార్తి ప్రారంభం కాగానే రైతులు పత్తి విత్తనాలు విత్తడం ప్రారంభించారు. ప్రతి రైతు తొలకరి జల్లులు కురుస్తాయి విత్తిన విత్తనం మొలకెత్తి అంకురమై ఆవిర్భవిస్తుందన్న ఆశతో పత్తి విత్తనాలు 90శాతం రైతులు నాటారు.ఆకాశాన్ని చూస్తున్న అన్నదాత :అన్నదాత పత్తి విత్తనమైతే విత్తాడు కాని.. తొలకరి జల్లుల జాడ కరువైంది. మే 25 న రోహిణి కార్తి ప్రారంభం కాగానే అత్యధిక ధర కలిగిన పత్తి విత్తనాలు తెచ్చి రైతు విత్తనం విత్తాడు. కాని గత 25 రోజులుగా ఒక్క చినుకు జాడ లేదు. దాంతో విత్తిన విత్తనం మొలకెత్తు తుందా లేదా అన్న మీమాంసలో ప్రతి రోజు మొగులుకు మొకం బెట్టి చూస్తున్నాడు రైతు. ఒక్కో విత్తనం ప్యాకెట్ కు రూ. 900 పెట్టి కొనుగోలు చేసి, కూలీలకు ఒక్కొక్కరికి రూ.400 కూలి, ట్రాక్టర్ దున్ని నందుకు ఖర్చు ఇలా పెట్టుబడి మీద పడుతుందేమో నని అన్నదాత ఆవేదన చెందుతున్నాడు. గత యేడు అటోఇటో తొలకరి వర్షాలు సమయానికి పడి విత్తనాలు మొలకెత్తాయి. కాని నేడు రోహిణి కార్తి పోయి మృగశిర కార్తి అంతిమ దశకు చేరుకన్నా ఒక్క చినుకు జాడ లేక అన్న దాతలో విత్తనాలు వృధా అవుతాయేమో నని ఆందోళన చోటు చేసుకుంది. కోనరావుపేట మండలంలో మొత్తం 28 గ్రామాల్లో. రైతులు పత్తి పంటను పలు ప్రయోజనాలనాశించి సాగు చేశారు. గత ఖరీఫ్ సీజన్ లో రైతాంగం వరి , పత్తి వేయిల ఎకరాల విస్తీర్ణంలో సాగు చేశారు. అయితే నైరుతి రుతు పవనాలు ఎప్పటి లాగే కేరళలో ప్రవేశించినప్పటికీ తెలంగాణ చేరడంలో ఎల్ నినో ప్రభావం చూపింది. ఈ యేడు ఖరీఫ్ సీజన్ లో రైతుకు ఆరంభంలోనే ఆవరోధం ఏర్పడినట్టు విత్తనాలు వేసిన వర్షాలు లేకపోవడంతో రైతులు కాలం కరుణిస్తుందా లేదా అని ఆకాశం వైపు ఆలుపెరుగక చూస్తున్నారు.ఎల్ నినోతో రుతుపవనాల ఆలస్యం:పసిఫిక్ మహా సముద్రంలో సముద్ర ఉపరి తల ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరిగే ఒక వాతావరణ విషయం. దీని ప్రభావం వల్ల ప్రపంచ వ్యాప్తంగా వర్షపాతంలో తీవ్ర మార్పులు చోటు చేసుకుంటాయి. భారత దేశంలో ఇది నైరుతి రుతుపవనాలను బలహీన పరిచి కరువు, వర్షాభావ పరిస్థితులకు దారి తీస్తుంది. ఎల్ నినో సమయంలో రుతుపవనాలు ఆలస్యం అవ్వడం, తక్కువ వర్షాలు కురువడం జరుగుతుంది. వరి, పప్పు దాన్యాలు, నూనెగింజలు వంటి వర్షాధార పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని వ్యవసాయ పరిశోధకులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు.

ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రాముపై మరో కేసు నమోదు
ఆదాయానికి మించి ఆస్తులు కలిగివున్నట్లు గుర్తింపు
రూ. 87.44 లక్షల అక్రమాస్తులు లభ్యం..
భారీగా నగదు, ప్లాట్లు గుర్తించిన ఏసీబీ అధికారులు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: కరీంనగర్ అర్బన్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ గుండెటి రాము (42) పై ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణల కింద అవినీతి నిరోధక శాఖ అధికారులు కేసు నమోదు చేశారు. గతంలో వేములవాడ ఎక్సైజ్ స్టేషన్ ఎస్ హెచ్ఓగా విధులు నిర్వహించిన ఆయన అధికార దుర్వినియోగానికి పాల్పడి అక్రమ మార్గాల్లో పెద్ద ఎత్తున ఆస్తులు కూడబెట్టారనే నమ్మదగిన సమాచారంతో ఈ నెల 24న ఏసీబీ అధికారులు ఈ కేసును నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఏడాది మార్చి 17న నమోదైన కేసు ఆధారంగా జగిత్యాలలోని భవానీ నగర్‌లో ఉన్న ఆయన అద్దె ఇంట్లో అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో నిందితుడి ఎస్‌బీఐ ఖాతాలో రూ. 29,88,317/ నగదు, ఆయన తండ్రి యూబీఐ ఖాతాలో రూ. 16,77,978/ బ్యాంక్ నిల్వలు ఉన్నట్లు గుర్తించారు. వీటితో పాటు ఇంట్లో రూ. 20,67,850/ చేతి నగదు, రూ. 11,97,000/ విలువైన ఇతర సామాగ్రి లభించాయి. అలాగే కరీంనగర్ పట్టణంలో రూ. 6,05,000/ విలువైన ఒక ఓపెన్ ప్లాట్, సిరిసిల్లలో రూ. 2,18,484/ విలువైన కమర్షియల్ ల్యాండ్‌కు సంబంధించిన పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం విలువ రూ. 87,44,629/ గా తేలినప్పటికీ, బహిరంగ మార్కెట్లో వీటి విలువ చాలా రెట్లు ఎక్కువగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ముందుగా వేములవాడ లో పనిచేసిన సమయంలో బెల్లం వ్యాపారు ల నుండి లంచం తీసుకున్నాడని అవినీతి సొమ్మును తన స్నేహితుడైన మరో ప్రభుత్వ ఉద్యోగి అకౌంట్లో ద్వారా మళ్ళించుకున్నట్లు గుర్తించి అదువులోకి తీసుకున్నారు. అప్పటి కేసు విచారణలో భాగంగా దర్యాప్తు చేసిన ఏసీబీ అధికారులకు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ గుండెటి రాము విధి నిర్వహణ సమయంలో తన పరిధి నుంచి అక్రమాలకు పాల్పడి ఆస్తులు కూడపెట్టినట్లు గుర్తించారు. బుధవారం నుండి తనిఖీలు చేసిన ఏసీబీ అధికారులు సుమారు కోటి రూపాయల విలువచేసే ఆస్తి పత్రాలతో పాటు నగదు కూడా బ్యాంక్ అకౌంట్ లో ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. కేసు విచారణ ఇంకా కొనసాగుతుందని ఎసిబి డిఎస్పి తెలిపారు.





యువత మాదకద్రవ్యాలకు
దూరంగా ఉండాలి
కలెక్టరేట్ నుండి పోలీస్ పరేడ్ గ్రౌండ్ వరకు భారీ ర్యాలీ
కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త : అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని, తెలంగాణ ఈగల్ ఫోర్స్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఖియాంటీ డ్రగ్ అవేర్నెస్ వీక్‌ఖి కార్యక్రమాలు కరీంనగర్లో ఉత్సాహంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, ఇతర ప్రభుత్వ విభాగాల సమన్వయంతో నగరంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ గీతాభవన్ చౌరస్తా మీదుగా పోలీస్ పరేడ్ గ్రౌండ్ వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో వివిధ విద్యాసంస్థల విద్యార్థులు, నర్సింగ్, మెడికల్ కాలేజీల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గీతాభవన్ చౌరస్తాలో నర్సింగ్ కళాశాల విద్యార్థినులు ప్రదర్శించిన వీధి నాటకం, అవగాహన గీతాలు ప్రజలను, తోటి విద్యార్థులను ఎంతగానో ఆలోచింపజేశాయి. ర్యాలీ అనంతరం కమిషనరేట్ కేంద్రంలోని అస్త్ర కన్వెన్షన్ హాలు లో పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఈగల్ ఫోర్స్ విడుదల చేసిన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం చల్మెడ ఆనందరావు మెడికల్ కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన స్కిట్ ఆకట్టుకుంది. నర్సింగ్ విద్యార్థినులు తమ నృత్య ప్రదర్శన ద్వారా డ్రగ్స్ రహిత సమాజంపై చక్కని సందేశాన్ని ఇచ్చారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను, దుర్వినియోగాన్ని అరికట్టేందుకు పోలీస్ శాఖతో పాటు అన్ని ప్రభుత్వ విభాగాలు ఎంతో కృషి చేస్తున్నాయని కొనియాడారు. అయితే, అధికారులు ఎన్ని చర్యలు తీసుకున్నప్పటికీ, యువతలో ఖిస్వీయ నియంత్రణఖి ఉన్నప్పుడే డ్రగ్స్ మహమ్మారికి దూరంగా ఉండి, తమ జీవిత లక్ష్యాలను చేరుకోగలరని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా యాంటీ డ్రగ్స్ వీక్ లో భాగంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విజేతలకు సిపి గౌష్ ఆలం చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సదస్సులో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిణి సరస్వతి, డిస్ట్రిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ పర్వీన్, ఏసీపీలు వేణుగోపాల్, విజయకుమార్, యాదగిరి స్వామి, ఆంటీ నార్కోటిక్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్ ఇతర పోలీస్, ఎక్సైజ్ అధికారులు, వివిధ విద్యాసంస్థల ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను
పారదర్శకంగా నిర్వహించాలి
బి.ఎల్.వో.ల ఇంటింటి ఫారాల పంపిణీని పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్.ఐ.ఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఓటరికి అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.గురువారం జగిత్యాల రూరల్ మండలం చల్ గల్ గ్రామంలో బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ ఫారాలను పంపిణీ చేస్తున్న విధానాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్‌వోలు ఓటర్లకు ఫారాల పంపిణీ, వివరాల నమోదు, అవగాహన కల్పన తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు.ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ఓటర్లకు ఫారాలను అందజేయాలని, ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం పని చేయాలని అన్నారు.ఓటర్ల నుంచి అందిన ఫారాలను నిర్ణీత గడువులోగా స్వీకరించి, వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు కూడా ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని సరైన సమాచారం అందించాలని కోరారు.ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే కీలక ప్రక్రియ అని పేర్కొన్న కలెక్టర్, అధికారులు, బీఎల్‌వోలు పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, తహసీల్దార్ హకీమ్,సంబంధిత సిబ్బంది, బీఎల్‌వోలు మరియు తదితరులు పాల్గొన్నారు.





ఇంటింటికి ఎస్ఐఆర్ పుస్తకాల పంపిణీ

ఓటరు జాబితాల సవరణకు శ్రీకారం
ప్రజలకు వివరాలు అందించిన తహసీల్దార్

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండల కేంద్రంలో గురువారం ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో నిర్వహించారు.మండల తహసీల్దార్ దత్తు ప్రసాద్‌రావు స్వయంగా సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ పుస్తకాలను పంపిణీ చేస్తూ ప్రజలకు వాటి ప్రాధాన్యతను వివరించారు.ఎన్నికల జాబితాల సవరణ ప్రక్రియను పారదర్శకంగా, సమగ్రంగా నిర్వహించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు.ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు నమోదు కావడంతో పాటు,మరణించిన వారు,ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి వివరాలను సకాలంలో గుర్తించి నమోదు చేయడం ద్వారా జాబితాలను మరింత ఖచ్చితంగా రూపొందించేందుకు ఎస్ఐఆర్ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రజలు తమ కుటుంబ సభ్యుల వివరాలను సక్రమంగా అందించి సర్వే ప్రక్రియకు సహకరించాలని తహసీల్దార్ సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న సేవలు,ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన సమాచారం ప్రతి ఇంటికి చేరేలా అధికారులు,సిబ్బంది సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు.గ్రామస్థుల సందేహాలను నివృత్తి చేస్తూ,అవసరమైన పత్రాల గురించి అవగాహన కల్పించారు.ప్రజల నుంచి



వచ్చిన అభిప్రాయాలను నమోదు చేసుకుంటూ,ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జీపీఓ రవీందర్‌రావు,అంగన్‌వాడీ టీచర్ ఉమా,ఆశా కార్యకర్త దేవేంద్ర,జీపీఓ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.వీరు తహసీల్దార్‌తో కలిసి ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ పుస్తకాలను పంపిణీ చేయడంతో పాటు ప్రజలకు అవసరమైన సూచనలు అందించారు.గ్రామంలోని ప్రతి కుటుంబాన్ని చేరుకునే విధంగా ప్రత్యేక కార్యాచరణ చేపట్టి సర్వే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు.ప్రజలు కూడా అధికారులకు సహకరిస్తూ తమ వివరాలను అందించడంతో కార్యక్రమం విజయవంతంగా సాగింది.ఎన్నికల వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో ఎస్ఐఆర్ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని అధికారులు పేర్కొన్నారు.

బాధితుల్లో మానసిక మార్పు కోసమే డీ అడిక్షన్ సెంటర్

పెద్దపల్లి డీసీపీ బి రామ్ రెడ్డిచికిత్స పొందుతున్న బాధితులకు ఆటవస్తువుల పంపిణీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

బాధితుల్లో మానసిక మార్పు కోసమే డీ అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేశామని పెద్దపల్లి డీసీపీ బి రామ్ రెడ్డి అన్నారు. గురువారం గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిసలైన బాధితులను తిరిగి సాధారణ జీవన విధానంలోకి తీసుకురావడం, వారి మానసిక స్థితి, ప్రవర్తనలో సానుకూల మార్పులు తీసుకురావడం లక్ష్యంగా గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డీ అడిక్షన్ సెంటర్‌ను పెద్దపల్లి డీసీపీ బి రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం రమేష్, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా డీ అడిక్షన్ సెంటర్‌లో చికిత్స పొందుతున్న బాధితుల ఆరోగ్య పరిస్థితి, వారికి అందుతున్న వైద్య సేవలు, చికిత్స పురోగతి గురించి వైద్యులు, సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.పెద్దపల్లి డీసీపీ బి రామ్ రెడ్డి మాట్లాడుతూ గంజాయి, ఇతర మత్తు పదార్థాల వ్యసనానికి గురైన వ్యక్తులు తిరిగి సమాజంలో గౌరవప్రదమైన జీవితాన్ని గడిపేలా అవసరమైన వైద్య, మానసిక, సామాజిక సహాయాన్ని అందించేందుకు పోలీసులు, వైద్యులు



సమన్వయంతో పనిచేయాలని సూచించారు. చికిత్స పొందుతున్న బాధితుల కాలక్షేపం, మానసిక ఉల్లాసం, ఆలోచనా విధానంలో సానుకూల మార్పు తీసుకురావాలనే ఉద్దేశంతో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆధ్వర్యంలో అందించిన క్యారమ్ బోర్డులు, చెస్ బోర్డులు తదితర ఆటవస్తువులను పంపిణీ చేశారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల వ్యసనం నుంచి పూర్తిగా బయటపడేందుకు వైద్య చికిత్సతో పాటు మానసిక ప్రోత్సాహం, కుటుంబ సభ్యుల సహకారం, సమాజం నుంచి నిరంతర మద్దతు కూడా అత్యంత అవసరమని పేర్కొన్నారు. వ్యసనానికి గురైన వారిని చిన్నచూపు చూడకుండా, వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించే విధంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు.

పెద్దపల్లిలో గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

ఎస్ఐ కే నరేష్ ఆధ్వర్యంలో పట్టుబడ్డ నిందితుడు
97.87 గ్రాముల ఎండు గంజాయి, పల్సర్ బైక్ స్వాధీనం



పెద్దపల్లి, ప్రభాతవార్త:పెద్దపల్లి పట్టణ పరిధిలో గంజాయి తరలిస్తున్న ఒక వ్యక్తిని పెద్దపల్లి టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్ఐ కే నరేష్ తెలిపిన వివరాల ప్రకారం... మంథని మండలం అక్కేపల్లి గ్రామానికి చెందిన, ప్రస్తుతం రామగిరి మండలం నాగేపల్లిలో నివసిస్తున్న 24 సంవత్సరాల షేక్ ఖలీం ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తూ గత రెండు సంవత్సరాలుగా గంజాయికి బానిసయ్యాడు. తను సంపాదించే డబ్బులు జల్సాలకు సరిపోకపోవడంతో, సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో గత ఆరు నెలలుగా పెద్దపల్లి పట్టణం చందపల్లిలోని డబుల్ బెడ్రూమ్ ఇళ్లలో ఉంటున్న షేక్ ఇమ్రాన్ అనే వ్యక్తి నుండి గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నాడు. అలా కొన్న గంజాయిని రామగిరి పరిసర ప్రాంతాల్లో ఎక్కువ ధరకు విక్రయిస్తూ లాభాలు గడిస్తున్నాడు.ఈ క్రమంలో జూన్ 25, 2026 నాడు షేక్ ఇమ్రాన్ వద్ద గంజాయి కొనుక్కుని తన పల్సర్ బైక్ పై రామగిరి వైపు వెళ్తుండగా, బండారికుంట శివారు ధర్మారం బైపాస్ రోడ్డులో సాయంత్రం 4 గంటలకు పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించాడు. ఎస్ఐ కే నరేష్ తన సిబ్బందితో కలిసి నిందితుడిని చాకచక్యంగా వెంబడించి పట్టుకున్నారు. నిందితుడి వద్ద నుండి 97.87 గ్రాముల ఎండు గంజాయితో పాటు రవాణాకు ఉపయోగించిన ఒక పల్సర్ బైక్ ను సీజ్ చేశారు. నిందితుడిని రిమాండ్ నిమిత్తం మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచనున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఎస్ఐ కే నరేష్, పీసీలు ప్రభాకర్, అనిల్ కుమార్, రియాజుద్దీన్ లను ఉన్నత అధికారులు అభినందించారు.

పుట్టపాక వద్ద రోడ్డు ప్రమాదం

ఒకరు మృతి ముగ్గురికి గాయాలు

మంథని రూరల్ ప్రభాతవార్త:





మంథని మండలం పుట్టపాక గ్రామం వద్ద గురువారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మరణించగా ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ధర్మారం గ్రామానికి శుభకార్యానికి వెళ్లి తిరిగి అక్కడి నుండి ఆక్కేపల్లి గ్రామానికి వెళ్తుండగా అర్ధరాత్రి 12 గంటల తర్వాత కారులో అధిక వేగంతో వచ్చి పుట్టపాక గ్రామ శివారులో కరెంట్ పోల్స్ కు ఢీకొని కారు బోల్తాపడింది. కారులో నలుగురు వ్యక్తులు ప్రయాణిస్తుండగా అందులో ఉన్న నలుగురికి తీవ్ర గాయాలు కాగా వారిని పెద్దపెల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తుండగా ఆక్కేపెల్లి గ్రామానికి చెందిన వేల్పుల మణికంఠ చికిత్స పొందుతూ మరణించాడు మరో ముగ్గురు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారిని మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వినియోగానికి పనికిరాని వస్తువుల వేలం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన వినియోగానికి పనికిరాని విద్యుత్, కంప్యూటర్ , వుడ్ ఆర్టికల్స్ బహిరంగ వేలం పారదర్శకంగా ముగిసింది. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ చేతన్ నితిన్, పర్యవేక్షణలో యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఈ వేలం నిర్వహించారు.వేలంలో ఉన్న వస్తువులను మూడు స్లాట్లుగా విభజించి బహిరంగంగా వేలం పాట నిర్వహించారు.

నేరాలు-దారుణాలు

కార్పొరేటర్ వేణుపై హత్యాయత్నం

ఇద్దరు నిందితుల అరెస్ట్

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



కార్పొరేటర్ సోమిడి.వేణు పై జరిగిన హత్యాయత్నం కేసులో త్రీ టౌన్ పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.బాధితుడు సోమిడి వేణు ప్రసాద్‌పై పథకం ప్రకారం హత్యాయత్నం జరిగినట్లు దర్యాప్తులో వెలుగులోకి వచ్చింది.ఈ నెల17న రాత్రి సుమారు 11.00 గంటల సమయంలో కిసాన్‌నగర్‌లోని రమనయ్య టిఫిన్ సెంటర్ సమీపంలో 29వ డివిజన్ కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్ మోటార్ సైకిల్‌పై ఇంటికి వెళ్తుండగా, వెనుక నుంచి వచ్చిన ఒక తెలుపు రంగు కారు ఢీకొట్టడంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. తొలుత ఈ సంఘటనను సాధారణ రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం జరిగింది.అయితే ఫిర్యాదు అనంతరం కేసు దర్యాప్తు చేపట్టిన త్రీ టౌన్ పోలీసులు సంఘటన స్థలం పరిసర ప్రాంతాలలోని సీసీటీవీ ఫుటేజీలను సేకరించి పరిశీలించగా కారు కదలికలు అనుమానాస్పదంగా ఉన్నట్లు గుర్తించారు. సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజీలు, ఇతర సాక్ష్యాల ఆధారంగా దర్యాప్తు కొనసాగించగా నిందితులు సుంచు కిషోర్ , సుద్దాల ప్రణయ్ !! జానీలు ఘటనకు పాల్పడినట్లు గుర్తించారు.నిందితులు వేణు రోజువారీ కదలికలను గమనించి, 17 రాత్రి అతడిని వెంబడించి, టయోటా గ్లాంజా కారుతో ఉద్దేశపూర్వకంగా అతని మోటార్ సైకిల్‌ను వెనుక నుంచి బలంగా ఢీకొట్టి హత్య చేయడానికి ప్రయత్నించారు. బాధితుడు మరణించాడని భావించి సంఘటన స్థలం నుంచి పరారయ్యారు.దర్యాప్తు అనంతరం నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకొని తమదైన శైలిలో విచారణ చేయగా వివరాలు వెలుగు చూశాయి.గతంలో ఉన్న వైరం కారణంగా హత్య చేసేందుకు ప్లాన్ వేసినట్లు నిర్ధారించారు. నిందితుల వద్ద నుంచి నేరానికి ఉపయోగించిన టయోటా గ్లాంజా కారు, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో నిందితులపై బీఎన్ఎస్ చట్టంలోని సెక్షన్ 109,రెడ్ విత్ 3(5) కింద కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచినట్లు ఇన్స్పెక్టర్ తిరుమల్ తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో యువకుని మృతి

రిసార్ట్ స్విమ్మింగ్ పూల్ లో మృతదేహం లభ్యం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



కొత్తపెల్లి మండలం కమాన్పూర్ గ్రామంలో ఓ ప్రైవేట్ రిసార్ట్ లో ఒక యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. కొత్తపెల్లి పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.పెద్దపెల్లి జిల్లా పాలితం గ్రామానికి చెందిన దుర్శేటి అఖిల్ 21 హైదరాబాదులో ప్రైవేటు ఉద్యోగ పనిచేస్తున్నాడు. గత నెల 30న జాతర కోసం వచ్చిన అఖిల్ తిరిగి వెళ్ళిపోయాడు. గురువారం ఉదయం అఖిల్ తన సోదరుని వాహనం తీసుకుని వెళ్లాడని తెలిసి ఫోన్లో సంప్రదించే ప్రయత్నం చేయగా అరవింద్ అనే వ్యక్తి మాట్లాడి కొత్తపల్లి మండలం కమాన్పూర్ లోని ఒక ప్రైవేట్ రిసార్ట్లో ఉన్నామని మీ తమ్ముడు అఖిల్ కనబడుటలేదని సమాచారం ఇచ్చారు. వెంటనే రిసార్ట్ లొకేషన్ పంపియడంతో అక్కడికి చేరుకున్న అఖిల్ సోదరుడు తండ్రి సతీష్ లు వాచ్ మెన్ ప్రశ్నించగా స్విమ్మింగ్ పూల్ వద్ద మృతదేహం లభ్యమైనట్లు తెలిపారు. అఖిల్ను ఎవరు తీసుకొచ్చారని ప్రశ్నించగా ధర్మారం మండలం దొంగతృత్తికి చెందిన అరవింద్ అనే వ్యక్తితో రిసార్ట్ కు వచ్చినట్లు అరవింద తో పాటు సుమారు 16 మంది వచ్చి పార్టీ చేసుకున్నట్లు గుర్తించారు. అఖిల్ను తీసుకువచ్చిన అరవింద తో పాటు అంజి అనే యువకుడు కూడా వంట ఉన్నాడని తన కుమారుని చావుకు ఆ ఇద్దరిపై అనుమానాలు ఉన్నాయని అ ఖిల్ తండ్రి సతీష్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సతీష్ ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతున్నట్లు కొత్తపెల్లి ఇన్స్పెక్టర్ కోటేశ్వర్ తెలిపారు.

మాజీ ఎంపీ వినోద్ కుమార్ , కుమారుడి వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ కుమారుడి వివాహ వేడుకకు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ వివాహ వేడుకకు హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.

అంకం రాహుల్ మృతిపై న్యాయ విచారణ జరుపాలి

కోరుట్ల, ప్రభాతవార్త :

అంకం రాహుల్ మృతిపై న్యాయ విచారణ జరిపించి, వారి కుటుంబానికి న్యాయం చేకూర్చాలని కోరుట్ల పట్టణంలో జగిత్యాల జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన కార్యక్రమం గురువారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘ వర్కింగ్ ప్రెసిడెంట్ జగిత్యాల జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ లు మాట్లాడుతూ అంకం రాహుల్ మృతిపై సిబిఐ విచారణ జరిపించి దోషులను శిక్షి ంచి వారి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మండలంలోని రాహుల్ స్వగ్రామం ఐలాపూర్ నుండి



మహిళలు, కోరుట్ల పట్టణ పరిసర గ్రామాల నుండి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి దాదాపు 2000 మంది పాల్గొని రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామీ, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు కామర్తపు మురళి, ఆప్కో మాజీ చైర్మన్ గడ్డం జగన్నాథం, మెతుకు సత్యం, చిలుక నర్సప్ప, బీసీ సంఘాల అధ్యక్షులు దాసు సురేష్, మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు అంబల్ల సుదర్శన్, పద్మశాలి నాయకులు రాపెల్లి సురేష్, గడ్డం మధు, ఆడెపు మధు, ఎంబెరి నాగభూషణం, గుంటుక విష్ణు, సాంబార్ ప్రభాకర్, పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం కోరుట్ల కార్యవర్గం, యువత కార్యవర్గం, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అనూప్ రావు, సురభి నవీన్ కుమార్, వివిధ పార్టీల నాయకులు కొంతం రాజు , అన్నం అనిల్, మచ్చ కవిత, దారిశెట్టి రాజేష్, రాయికల్ పట్టణ పద్మశాలి సంఘ కార్యవర్గం కోరుట్ల మండల వివిధ గ్రామాల పద్మశాలి సంఘ నాయకులు పాల్గొన్నారు

వికసిత్ భారత్ అంశాలపై పుస్తకం అందజేత

కోరుట్ల, ప్రభాతవార్త :



భారత ప్రధాని నరేంద్ర మోదీ గారి పాలన 12 ఏళ్ల పూర్తయిన సందర్భంగా చేపట్టిన విశేష్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా కోరుట్ల పట్టణంలోని రిటైర్డ్ టీచర్ వెంకట్రెడ్డి గంగాధర్ కలిసి మోదీ అందిస్తున్న సంక్షేమ పథకాలు, సుపరిపాలన ఖీవికసిత్ భారత్ఖి అంశాలపై బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ పుస్తకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి, బిజేవైఎం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

డార్మెటరీ నిర్మాణానికి అనుమతి

మేడిపల్లి, ప్రభాతవార్త :

మేడిపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థినుల కోసం అదనపు డార్మెటరీ అవసరాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే డార్మెటరీ నిర్మాణానికి అనుమతి మంజూరు చేయాలని ఆదేశించి ప్రొసీడింగ్స్ ఇచ్చారు.ఈ మేరకు పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలుపుతూ, ఆనందం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

మల్యాల/ ప్రభాతవార్త

మండలంలోని మ్యాడపల్లి గ్రామంలో పలుచోట్ల సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ చేపట్టేందుకు గాను కరీంనగర్ డిసిసి అధ్యక్షులు చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం రూ 20 లక్షల నిధులను మంజూరు చేసినందుకు గ్రామ సర్పంచ్ గాతం అంజయ్య ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు, కార్యక్రమంలో మండల కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు దిండు ప్రవీణ్, నాయకులు గుర్రాల సురేష్, ఆంజనేయులు, నారాయణ అమరేందర్ రెడ్డి, మరాఠీ కమల్ మహేష్ వార్డు సభ్యులు రాజా గంగయ్య హరీష్ తోపాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు,



పోచమ్మకు బోనమెత్తిన మద్దుట్ల ఊరంతా పోచమ్మ బోనాల పండుగ

మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల మండలం మద్దుట్ల గ్రామంలో గురువారం గ్రామ దేవత పోచమ్మ తల్లికి బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు, ఇటీవలే నూతనంగా పోచమ్మ ఆల్నయ నిర్మాణం జరిపి పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం లో భాగంగా ముగింపు సందర్భంగా గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు డప్పు చప్పుళ్లతో నెత్తిన బోనాలతో ఆలయానికి తరలివచ్చి గ్రామ దేవత పోచమ్మ తల్లికి నైవేద్యాలు బోనాలను సమర్పించారు, గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలతో పాటు గ్రామ సర్పంచ్ సంకుర్తి తిరుపతి సింగిల్ విండో చైర్మన్ బోయినపల్లి మధుసూదన్ రావు, మాజీ ఎంపిటిసి పోతాని రవి, నాయకులు అరుణ్ రావు పవన్ రావు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు,

రామడుగు నూతన తహసీల్దార్ గా రాజమల్లు



రామడుగు, ప్రభాత వార్త :

రామడుగు మండల నూతన తాసిల్దార్ గా దాసరి రాజమల్లు గురువారం నాడు బాధ్యతలు స్వీకరించారు.వారు గతం లో వీణ వంక మండలం లో తహసీల్దార్ గా విధులు నిర్వహించారు.

నడుచుకుంటూ వెళ్తున్న యువకుడిని డీ కొట్టిన ట్రాలీ ఆటో యువకుడి మృతి

చొప్పదండి,ప్రభాతవార్త:

చొప్పదండి మండలం ఆర్నకుండ గ్రామానికి చెందిన గుంట మహేష్ (25) డిగ్రీ పూర్తి చేసి హమాలీగా పని చేసుకుంటున్నాడు, బుధవారం చొప్పదండలో అమరగుండ సురేష్ యొక్క కుమార్తె వివాహం జరిగగా అట్టి పెళ్లి భరత్ కు మహేష్ ఇంటి నుండి 9 గంటలకు వెళ్ళినాడని, పెళ్లి భరత్ ముగించుకొని తిరిగి ఇంటికి నడుచుకుంటూ వచ్చే క్రమంలో బుధవారం రోజున రాత్రి11:30 గంటల సమయం లో చొప్పదండి నుండి ధర్మారం వైపు వెళ్తున్నటువంటి ట్రాలీ ఆటో (టి ఎస్17 టి 4056) మర్లవాడ వద్ద నడుచుకుంటూ వెళ్తున్నటువంటి మహేష్ ను వెనుక నుండి ఢీ కొట్టడంతోవెంటనే మహేష్ ను మొదటగా ప్రభుత్వ ఆసుపత్రికి 108 అంబులెన్స్ లో తరలించడం జరిగింది. తర్వాత మెరుగైన చికిత్స గురించి అపోలో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించడం జరిగిందని పోలీసులు తెలిపారు . ఇట్టి విషయంపై మృతుడి తండ్రి భీరయ్య ఫిర్యాదు మేరకు డ్రైవర్ గుమ్మడి తిరుపతి పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



కోరుట్ల వార్త



కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మమేకమై వారికి పాఠాలు బోధించారు. విద్యార్థుల అభ్యాస స్థాయిని తెలుసుకుంటూ విద్యా ప్రమాణాల పై ఆరా తీశారు.అనంతరం పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి



కలెక్టర్, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందుతున్నదీ లేనిది విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజన నాణ్యతను విద్యార్థులతో కలిసి సహబంతి భోజనం చేశారు, పరిశుభ్రత, పాఠశాల నిర్వహణ పై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థినుల కోసం అదనపు డార్మెటరీ అవసరాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వెంటనే డార్మెటరీ నిర్మాణానికి అనుమతి మంజూరు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీఓ జీవాకర్ రెడ్డి, ఎస్సీ వెల్ఫేర్ అధికారి రాజ్‌కుమార్, బీసీ వెల్ఫేర్ అధికారి జయరాజ్, తహసీల్దార్ మునిందర్ పాఠశాల సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పాఠశాలల తనిఖీలు నిర్వహణ

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

కోరుట్ల మండలంలోని పైడిమడుగు గ్రామంలో గురువారం ఎంపీడీవో వోదెల రామకృష్ణ పర్యటించారు. గ్రామంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని పరిశీలించి, విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, పరిశుభ్రత పర్యవేక్షి ంచారు. అనంతరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. గ్రామంలోని కమ్యూనిటీ సోక్‌పిట్‌ను పరిశీలించి, పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరచాలని సంబంధిత సిబ్బందికి సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బడుగు భూమేశ్వర్, కార్యదర్శి శ్రీనివాస్,ఫీల్డ్ అసిస్టెంట్ ప్రవీణ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



జిల్లా ప్రజా సమస్యల పరిష్కారంలో నిరక్ష్యం వద్దు

కలెక్టర్ భవేశ్ మిశ్రా

భూ భారతి దరఖాస్తులు 60 రోజుల్లోగా పరిష్కరించాలి

అధికారులకు స్పష్టమైన ఆదేశాలు



నిర్మల్, జూన్ 25, ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారుల నిరక్ష్యాన్ని ఏమాత్రం సహించబోమని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా హెచ్చరించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల సూపరింటెండెంట్లు, అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ఈ ఆదేశాలు జారీ చేశారు.ప్రజల నుంచి వచ్చే ప్రతి సమస్యను అత్యంత ప్రాధాన్యతతో పరిగణించాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణిలో స్వీకరించే ఫిర్యాదులను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేసి, సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.భూ భారతి కింద వచ్చిన దరఖాస్తులను నిర్దేశిత గడువు 60 రోజుల్లోగా తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ సమస్యలపై ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఈ గడువును కచ్చితంగా పాటించాలన్నారు.ప్రతి విభాగం రికార్డులను క్రమం తప్పకుండా పరిశీలించి నవీకరించాలని, కలెక్టరేట్ ఉద్యోగుల హాజరును నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. అవుట్‌సోర్సింగ్ సిబ్బందికి ప్రతి నెలా సకాలంలో వేతనాలు చెల్లించేలా చూడాలని అధికారులను ఆదేశించారు.విధుల నిర్వహణలో అలసత్వానికి తావు లేదని హెచ్చరించిన కలెక్టర్, పెండింగ్ అంశాలపై సమగ్ర సమాచారాన్ని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని కోరారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి రాథోడ్ రమేష్, వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, అధికారులు పాల్గొన్నారు.

ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

లక్షెట్టిపేట, జూన్ 25, ప్రభాతవార్త



ప్రజా ఆరోగ్యం దృష్ట్యా జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వార్డులు, రిజిస్టర్లు, ల్యాబ్, పరిసరాలను పరిశీలించి అధిక శాతం నమోదు అవుతున్న వ్యాధులు, అందిస్తున్న చికిత్స వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య రంగ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలను ఆధునికరిస్తూ, ఆధునిక సాంకేతిక పరికరాలను సమకూర్చి ప్రజలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం అయినందున వ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అవసరమైన మందుల నిల్వలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది నిధుల పట్ల సమయపాలన పాటించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి భోజనశాల, అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యా రంగంలో ఆచరణాత్మక మార్పులను తీసుకువస్తూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని వెంకటరావుపేట గ్రామంలో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బూత్ స్థాయి అధికారులకు కార్యక్రమం నిర్వహణపై పలు సూచనలు చేశారు. ఎన్యుమరేషన్ ఫారాలు అందజేయడం, తిరిగి సేకరించడం, వివరాల నమోదు అంశాలలో జాగ్రత్త వహించాలని, ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సందర్శించి తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మోలిక వసతుల రంగాన్ని వేగవంతం చేసేందుకు దిశా నిర్దేశం

జిల్లా అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 25, ప్రభాతవార్త :

జిల్లాలో పారిశ్రామిక, మౌలిక వసతుల రంగాన్ని వేగవంతం చేసేందుకు భవిష్యత్తులో చేపట్టే చర్యలపై దిశా నిర్దేశం చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ప్రధానమంత్రి గతి శక్తి జిల్లా ప్రణాళికల పురోగతిపై కేంద్ర ప్రభుత్వ వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ, ఇంటర్నల్ ట్రేడ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు.



మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ, ఇంటర్నల్ ట్రేడ్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి గతి శక్తి పథకం సంబంధించి జిల్లా మాస్టర్ ప్లాన్ పై వివరించారు. జిల్లాస్థాయిలో మౌలిక వసతుల కల్పన, లాజిస్టిక్ అభివృద్ధి ప్రణాళికలు, క్షేత్రస్థాయిలో ప్రణాళికల పురోగతి, వివరాల నవీకరణ అంశాలపై చర్చించారు. ఈ కాన్ఫరెన్స్ లో పంచాయతీరాజ్ ఈఈ. ధర్మేంద్ర, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ అశోక్, రోడ్లు భవనాల శాఖ డిఈ రాజశేఖర్, ఆకాంక్షిత బ్లాక్ ఫెలో బాలరాజు హాజరయ్యారు.

మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి

సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్

రామగిరి ప్రభాతవార్త

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తూ ఆదర్శవంత గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్ అన్నారు. గురువారం రామగిరి మండలం చందనాపూర్ గ్రామంలో మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఈజీఎస్ ద్వారా మంజూరైన పది లక్షల రూపాయల సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా వర్షాకాలంలో బురద నీటి నిలువల సమస్యలు తొలగిపోయి ప్రజలకు ఈ సీసీ రోడ్డు తో రాకపోకలకు సులభతరం అవుతాయని పేర్కొన్నారు. గ్రామంలో మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడం కోసం మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చొరవతో గ్రామ అభివృద్ధికి అవసరమైన మరిన్ని పనులు చేపట్టి ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిగురు రజిత రాంచందర్, మాజీ ఎంపీటీసీ ఎలువాక ఓదెలు తదితరులు పాల్గొన్నారు.



రైతు వేదిక లో విత్తన మేళా

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని పోత్కపల్లి లో నీ రైతు వేదిక లో గురువారం రైతు వేదికలో విత్తన మేళా అనే కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి బి భాస్కర్ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వలన రైతు సోదరులు ఆరుతడి పంటలు, తక్కువ కాల పరిమితి ఉన్న వరి రకాలను సాగు చేయాలి అని రైతులకు సూచించారు ఈ సందర్భంగా, రైతు వేదిక లో ప్రభుత్వం నిర్ణయించిన బోనస్ వర్తించే 7 రకాల సన్న వడ్ల విత్తనాలను విత్తన మేళా లో విత్తనం పెట్టారు ఈ కార్యక్రమ లో రైతులు పాల్గొని విత్తనాలను కొనుగోలు చేశారు

కేంద్ర ప్రభుత్వ విధానాలతో దేశంలో ప్రజాస్వామ్య హక్కులకు భంగం

పౌరహక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు

బొంకూరి లక్ష్మణ్



పెద్దపల్లి, ప్రభాతవార్త:ఎమర్జెన్సీ నుంచి ఆపరేషన్ కగార్ వరకు దేశంలో పౌరహక్కుల ఉల్లంఘనే జరుగుతోందని పౌరహక్కుల సంఘం (సీఎల్సీ) ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బొంకూరి లక్ష్మణ్ ఆందోళన వ్యక్తం చేశారు. 1975లో విధించిన ఎమర్జెన్సీకి 51 సంవత్సరాలు గడిచిన సందర్భంగా పౌరహక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇందిరా ఎమర్జెన్సీ నుండి మోడీ ఆపరేషన్ కగార్ వరకు పౌరహక్కుల ఉల్లంఘనలు అనే అంశంపై పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో గురువారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బొంకూరి లక్ష్మణ్ అధ్యక్షత వహించగా విభిన్న ప్రజాసంఘాల నాయకులు, వక్తలు హాజరై మాట్లాడారు. 1975 ఎమర్జెన్సీ భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఒక చీకటి అధ్యాయమని, నాటి రోజుల్లో ప్రజల ప్రాథమిక హక్కులను కాలరాసి, విభిన్న అభిప్రాయాలను అణచివేసి, వేలాది మంది రాజకీయ నాయకులు, కార్యకర్తలను జైళ్లకు పంపిన ఘటనలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. పౌరహక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బొంకూరి లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో భిన్న రూపాల్లో అదే నిర్బంధ ధోరణులు కొనసాగుతున్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను పరిమితం చేస్తూ, విభిన్న స్వరాలను దేశద్రోహం, ఉగ్రవాదం పేరుతో అణచివేసే ప్రయత్నాలు చేస్తోందని మండిపడ్డారు. ముఖ్యంగా ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీ ప్రాంతాల్లో జరుగుతున్న సైనిక చర్యలు స్థానిక ప్రజల జీవన హక్కులను, రాజ్యాంగబద్ధ హక్కులను తీవ్రంగా ఉల్లంఘిస్తున్నాయని పేర్కొన్నారు. దేశంలో దళితులు, ఆదివాసీలు, మైనారిటీలు, మహిళలపై పెరుగుతున్న దాడులు ఆందోళన కలిగిస్తున్నాయని, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు ప్రజాస్వామ్య శక్తులు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న, తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీ పీ ఎఫ్) రాష్ట్ర కార్యదర్శి గాండ్ల మల్లేశం, సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య, కే పీ పీ ఎస్ జిల్లా అధ్యక్షులు కల్లేపల్లి అశోక్, జిల్లా కమిటీ సభ్యులు అంజన్న, సీఎల్సీ జిల్లా సహాయ కార్యదర్శి రెడ్డిరాజుల సంపత్, జిల్లా ఉపాధ్యక్షులు నారా వినోద్, బండారి రాజలింగు, టీ పీ ఎఫ్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు జైపాల్ సింగ్, సామాజిక ఉద్యమకారులు ఎరుకల రాజన్న, ప్రజా సంఘాల నాయకులు రామిల్ల బాపు, యాదన్న, సమ్మన్న, దస్తగిరి, శంకరయ్య, పొలాస సందీప్ పాల్గొన్నారు.

దేవాలయ హుండీ ఆదాయం రూ 70,6934

ఇల్లందుకుంట, ప్రభాతవార్త:

హుజూరాబాద్ నియోజకవర్గం ఇల్లందకుంటలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయ హుండీ ఆదాయం దేవాదాయ శాఖ పరిశీలకులు సత్యనారాయణ ఆధ్వర్యంలో లెక్కించగా రూ 70,6934 సమకూరింది. గురువారం ఆలయ సిబ్బంది, భక్తుల ఆధ్వర్యంలో 78 రోజుల హుండీలను లెక్కించగా 70,6934 వచ్చినట్లు ఈ ఓ సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మోహన్, మల్లారెడ్డి, సురేందర్, అర్చకులు వంశీధరాచార్యులు పలువురు పాల్గొన్నారు.

7వ వార్డులో డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలి

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :

మెట్ పల్లి పట్టణంలోని 7వ వార్డులో నెలకొన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కోరుతూ వార్డు ప్రజలు గురువారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రికి, మున్సిపల్ మేనేజర్ వెంకటలక్ష్మికి వినతిపత్రం సమర్పించారు.వార్డు ప్రజల వివరాల ప్రకారం, సుమారు 20 సంవత్సరాలుగా ఉన్న డ్రైనేజీ కల్వర్టును ఆక్రమించి ఇంటి నిర్మాణానికి అనుమతులు పొంది వ్యాపార సముదాయాన్ని నిర్మించారని తెలిపారు. దీంతో మురుగు నీరు వెళ్లే మార్గం మూసుకుపోయి నీరు అక్కడే నిల్వ ఉంటోందన్నారు. ఫలితంగా దుర్గంధం వెదజల్లడంతో పాటు మురుగు నీరు సమీప నివాసాల్లోకి చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ప్రస్తుతం ఆ ప్రాంతం నివాసయోగ్యంగా లేని పరిస్థితులు నెలకొన్నాయని, ప్రజారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం



ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అక్రమ నిర్మాణంపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవడంతో పాటు డ్రైనేజీ ద్వారా మురుగు నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు చేపట్టి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి వేణు, నర్సు నవ్య, సఫియా బేగం, మనోహర్, లక్ష్మి తదితర వార్డు ప్రజలు పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

యువత మత్తు పదార్థాల దూరంగా ఉంటూ భవిష్యత్తు కోసం కష్టపడాలని ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి సూచించారు. గురువారం కోనరావుపేట మండలంలోని మరిమట్ల గ్రామం ఏకలవ్య గురుకుల పాఠశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు యాంటి డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు డ్రగ్స్ వినియోగం వల్ల యువత జీవితాలు నాశనం అవుతున్నాయన్నారు.మత్తు పదార్థాలకు అలవాటు పడటం వ్యక్తిగత జీవితానికే కాకుండా కుటుంబం, సమాజంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి, విద్యా భ్యాసంపై పూర్తి దృష్టి సారించాలని సూచించారు. డ్రగ్స్ వ్యతిరేక సందేశాన్ని విస్తృతంగా చాటిచెప్పేందుకు విద్యార్థులతో స్లోగన్ రైటింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని డ్రగ్స్ నిర్మూలనపై తమ సందేశాలను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



ఉప సర్పంచ్‌ల చెక్ పవర్ తొలగించవద్దు

చందుర్తి / ప్రభాతవార్త



ఉప సర్పంచ్‌ల చెక్ పవర్ తొలగించవద్దని చందుర్తి మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షులు గంట మల్లేశం అన్నారు. ప్రభుత్వం ఉప సర్పంచ్ లకు చెక్ పవర్ తొలగిస్తుందని సోషల్ మీడియాలో ప్రచారం కావడంతో ఆందోళన చెందిన ఉప సర్పంచ్ లు చెక్ పవర్ తొలగింపు నిజం కాదని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ప్రకటన చేయాలని కోరుతూ..హలో ఉప సర్పంచ్ చలో హైదరాబాద్... అని రాష్ట్ర ఉప సర్పంచ్ల ఫోరం ఇచ్చిన పిలుపు మేరకు హైదరాబాద్ తో ఇందిరా పార్క్ ధర్నా చౌక్ కు మండల ఉప సర్పంచ్ లు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెక్ పవర్ తమ హక్కుని తొలగించే ప్రయత్నం చేస్తే ఎంత దూరమైన వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు జీవన్ రెడ్డి, ఉప సర్పంచ్ లు హరీష్, ఏరెడ్డి ప్రవీణ్ రెడ్డి, అనిల్, పల్లపు ఇసాక్, స్వామి, మహేందర్ రెడ్డి ఉన్నారు.

సమగ్ర ఓటర్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్

చందుర్తి / ప్రభాతవార్త



గ్రామాలలో సమగ్ర ఓటర్ సర్వే (సర్) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిం చాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బూత్ లెవెల్ ఆఫీసర్లను ఆదేశించారు, గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుండి అన్ని మండలాల తాహసిల్దార్ కార్యాలయాల్లో బిఎల్వోలు, ఈఆర్వోలు, ఏఈఆర్ఓ తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఓటర్ సమగ్ర సర్వేపై దిశా నిర్దేశం చేశారు, గ్రామాలలో బిఎల్ఓ లు క్షేత్రస్థాయిలో ఇంటింటా సందర్శించి ఎన్యుమరేషన్ ఫారం అందజేయాలన్నారు, కొత్త పాస్ పోర్ట్ సైజు ఫోటో బిఎల్ఓ లకు అందజేయాలన్నారు, ప్రత్యేక ఓటర్ సవరణ కార్యక్రమం చాలా గొప్ప కార్యక్రమమని ఈ కార్యక్రమం ఈనెల 25వ తేదీన ప్రారంభమై జూలై 24వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు, బి ఎల్ వో లు క్షేత్రస్థాయిలో పర్యటించి సమగ్ర ఓటర్ సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయాల న్నారు, ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ భూపతి, డిప్యూటీ తాహసిల్దార్ శ్రీలత, అన్ని గ్రామాల బిఎల్వో లు,జిపిఓలు పాల్గొన్నారు.

జగిత్యాల పట్టణంలో ఎస్ఐఆర్ నిర్వహణ ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పిస్తున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గాజంగి నందయ్య

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలో నిర్వహించిన ఎస్ఐఆర్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని పరిశీలించి, ప్రజలకు అవగాహన కల్పించే చర్యలపై పార్టీ నాయకులతో చర్చించారు.అనంతరం గాజంగి నందయ్య మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ప్రజలకు మరింత చేరువ చేసే బాధ్యత బూత్ లెవల్ అధికారులు (బిఎల్ఓలు), బూత్ లెవల్ ఏజెంట్లపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం అమలులో వారు అప్రమత్తంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేయాలని కోరారు.జగిత్యాల జిల్లా ప్రజలు ఈ కార్యక్రమం ద్వారా లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకొని, సంబంధిత ప్రక్రియలను పూర్తి చేసి ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతోనే ఇటువంటి కార్యక్రమాలు విజయవంత మవుతాయని ఆయన అన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ప్రతి పౌరుడు తన హక్కులు, బాధ్యతల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వ కార్యక్రమాలపై చైతన్యంతో ముందుకు రావాలని గాజంగి నందయ్య పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మానపురి మహేష్ జమున, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు సిరిపురం మహేందర్, టీపీసీసీ ఎన్నారై సెల్ కన్వీనర్ చాంద్ పాషా, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ముఖేష్ కన్నా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త

సర్ పరిశీలనలో కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా పని చేయాలి

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభమైన ఎస్ఐఆర్ ఓటరు పరిశీలన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అత్యంత జాగ్రత్తగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు సూచించారు. గురువారం మెట్‌పల్లి మున్సిపల్ పరిధిలోని 6వ వార్డులో నిర్వహించిన ఓటరు పరిశీలన కార్యక్రమంలో ఆయన పాల్గొని దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు), ఇన్‌చార్జీలు మరియు పార్టీ శ్రేణులు పకడ్బందీగా పని చేయాలని పేర్కొన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో ఒక్క ఓటు కూడా అక్రమంగా తొలగింపుకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, 6వ వార్డు ఇన్‌చార్జి బూర మహేందర్ గౌడ్, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు నాయిని సురేష్ గౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజీ సదానంద చారి, బీఎల్ఏలు రజిత, మేఘన, ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకటరెడ్డి, కౌన్సిలర్ అజయ్, జెట్టి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ఎస్సై నవీన్ కుమార్

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై నవీన్ కుమార్ సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇబ్రహీంపట్నంలో గురువారం కళాశాల, పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు మాదక ద్రవ్యాల (డ్రగ్స్) వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆసం సంజీవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై నవీన్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. డ్రగ్స్ వినియోగం ఆరోగ్యపరంగా, మానసికపరంగా తీవ్ర నష్టాలను కలిగిస్తుందని వివరించారు. మత్తు పదార్థాల వినియోగం చట్టరీత్యా నేరమని, విద్యార్థులు వాటికి దూరంగా ఉండాలని సూచించారు. యుక్తవయసులో చెడు వ్యసనాలకు బానిసలైతే భవిష్యత్తు దెబ్బతింటుందని, విద్యార్థి దశలో విద్యపైనే పూర్తి దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఎస్సై నవీన్ పేర్కొన్నారు. క్రమశిక్షణ, మంచి ఆలోచనలు మరియు సానుకూల దృక్పథంతో ముందుకు సాగితే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినీవిద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ నెల 27న వరంగల్‌లో మెగా జాబ్ మేళా

జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించే లక్ష్యంతో, భారత ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపక మంత్రిత్వ శాఖ , స్కిల్ ఇండియా మిషన్, నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో లివరంగల్ కౌశల్ మహోత్సవం 2026లిజాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్, అంతకంటే ఎక్కువ విద్యార్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆసక్తి గల అభ్యర్థులు ఉచిత రిజిస్ట్రేషన్ కోసం 88000 55555 ,8001239626 నంబర్లను సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

నులి పురుగుల మాత్రలు పకడ్బందీగా పంపిణీ

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్0 నుంచి ఐదేండ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా వేయించాలిప్రతి మంగళ, శుక్రవారం డ్రై డే నిర్వహించాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

నులి పురుగుల మాత్రలు పకడ్బందీగా పంపిణీ చేయాలి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు .పల్స్ పోలియో, నులిపురుగుల మాత్రల పంపిణీ, సీజనల్ వ్యాధుల సన్నద్ధతపై వైద్య ఆరోగ్య శాఖ, వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్సు కమిటీతో సమావేశం గురువారం జిల్లా కలెక్టర్ నిర్వహించారు. పల్స్ పోలియోపై రూపొందించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ,అధికారులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ జిల్లాలో 0 నుంచి ఐదేండ్లలోపు పిల్లలు 41,147 మంది పిల్లలు ఉన్నారని తెలిపారు. ఎ. వారంలో రెండు రోజులు డ్రై డేగా పాటించాలిజిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ పరిధిలో ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డేగా పాటించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. డెంగీ వ్యాప్తి చేసే దోమలు నిలువ ఉన్న మంచి నీటిలో పెరుగుతాయని తెలిపారు. వానాకాలం నేపథ్యంలో ఇండ్లలో పాత టైర్లు, కూలర్లు, ఇతర పాత్రలు, ఇంట్లో, ఇంటి ఆవరణలో నీరు నిలువ ఉండకుండా చూడాలని సూచించారు. నిలువ నీటిని తొలగించాలని తెలిపారు. ఫాగింగ్ యంత్రాలు పూర్తి స్థాయిలో వినియోగించాలని, క్రమం తప్పకుండా ఫాగింగ్ చేయాలని ఆదేశించారు. జిల్లా పంచాయతీ అధికారి, మున్సిపల్ కమిషనర్లు క్షేత్ర స్థాయిలో తనిఖీ చేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాలలో పారిశుధ్య పనులు చేయించాలని, ఆవరణ శుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటితోపాటు ఆవరణ శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, దీంతో అన్ని వ్యాధులు దూరం అవుతాయని తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో వెంకట మాధవరావు, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, జిల్లా పంచాయతీ అధికారి షర్ఫుద్దీన్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా,లోకేష్, వైద్యులు, సిబ్బంది, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

మాదక ద్రవ్యాల వ్యతిరేకంగా పోలీసుల ర్యాలీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ప్రపంచ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని గంభీరావుపేట మండల కేంద్రంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఎస్సై సిహెచ్. శ్రీకాంత్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. ‘‘మన ఊరు నుండి డ్రగ్స్‌ను తరిమికొడదాం’’ అనే నినాదంతో డ్రగ్స్ కు వ్యతిరేకంగా అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, ‘‘డ్రగ్స్ ఫ్రీ లక్ష్యంగా యువత, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాలు వ్యక్తిగత ఆరోగ్యానికే కాదు, కుటుంబాలకు, సమాజానికి, యువత భవిష్యత్తుకు తీవ్ర ముప్పుగా మారుతున్నాయని ఆయన అన్నారు. సరదా, ఒత్తిడి, చెడు స్నేహాలు, తప్పుదారి పట్టించే అలవాట్లు యువతను డ్రగ్స్ వైపు నెడుతున్నాయని, అలాంటి పరిస్థితులను ముందుగానే గుర్తించి వారిని సరైన దిశగా నడిపించడం కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యతని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సతీష్, ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ లక్కిరెడ్డి సంతోష్ రెడ్డి, పోలీస్ సిబ్బంది సత్యనారాయణ, నరేష్, ఉపాధ్యాయులు దేవరాజ్, సునీత తో పాటు పలువురు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ప్రారంభం

జాజిరెడ్డిగూడెం, జూన్ 25 (ప్రభాత వార్త):

మండలంలోని రామన్నగూడెం గ్రామంలో బుధవారం ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా బీఎల్ఓలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటరు జాబితా సవరణకు సంబంధించిన దరఖాస్తులను ప్రజలకు అందజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటరు వివరాలను సరిచేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓలు సుధాకర్, పుష్పలత, నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, పొట్టెపాక సైదులు, రేఖల సైదులు, వెంకన్న, వార్డు సభ్యులు, గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

కొమ్మాలలో బీఆర్ఎస్ కార్యకర్తలకు దప్పుల పంపిణీ

జాజిరెడ్డిగూడెం, జూన్ 26 (ప్రభాత వార్త):

మండలంలోని కొమ్మాల గ్రామంలో గురువారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్ పార్టీ కార్యకర్తలకు డప్పులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయిలో మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త క్షేతస్థాయిలో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గుండాగాని సోమేశ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి వల్లపు గంగయ్య, మండల నాయకుడు తాడూరి రామకోటి, సర్పంచ్‌లు వల్లపు గంగయ్య, నున్న యాదగిరి, ఉపసర్పంచ్ గడ్డం ఉమా వెంకన్న, వార్డు సభ్యురాలు లావణ్య ఉపేందర్తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మాజీ మంత్రి సుద్దాల దేవయ్య పరామర్శ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని తాళ్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గుమ్ముటాల నర్సింహా రెడ్డి మాతృ మూర్తి ఎల్లవ్వ ఇటీవల మరణించగా మాజీ మంత్రి సూద్దాల దేవయ్య గురువారం పరామర్శించారు.కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి సత్యం,మాజీ సింగిల్ విండో చైర్మన్ చంద్రారెడ్డి,నాయకులు ఉడుతల వెంకన్న, ఎర్రోజు కిషన్,నరేందర్ రెడ్డి,రవీందర్ గౌడ్,మల్లేశం,హనుమంతా రెడ్డి,రాములు,రాజయ్య ఉన్నారు.

ఎస్ఐఆర్ కు ఓటర్లు సహకరించాలి



ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని గ్రామాల్లో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమానికి ఓటర్లు పూర్తి సహకారం అందించాలని తహసీల్దార్ సురేష్ కోరారు.మండలములోని అనంతారంలో చేపట్టిన ఓటర్ల సర్వే కార్యక్రమాన్ని గురువారం ఆయన పరిశీలించారు.ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా అధికారులు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారని తెలిపారు.ఓటర్లు తమ వివరాలను సక్రమంగా అందించి జాబితా నవీకరణకు సహకరించాలని సూచించారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని,తప్పులు ఉంటే వెంటనే సరిచేయించుకోవాలని అన్నారు.ప్రజల సహకారంతో పారదర్శక ఓటరు జాబితా తయారు చేయడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలిజిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ఎల్లారెడ్డిపేట సామాజిక ఆరోగ్య కేంద్రంలో తనిఖీ

ఎల్లారెడ్డిపేట, జూన్ 25,ప్రభాత వార్త

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా కలెక్టర్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, ఔట్ పేషెంట్ రిజిస్టర్, ల్యాబ్, మందులు ఇచ్చే గది, ఇన్ పేషెంట్ వార్డు పరిశీలించి.. రోగులతో మాట్లాడి సేవలపై ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని సూచించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై వివరించాలని పేర్కొన్నారు. నీటిని కాచి చల్లార్చిన తర్వాత తాగేలా అవగాహన కల్పించాలని తెలిపారు. వ్యాక్సినేషన్ వంద శాతం పూర్తి చేయాలని, గర్భిణులకు క్రమం తప్పకుండా అన్ని పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు.

సిరిసిల్ల వార్త

ఓటర్లు ఉన్న ఇంటింటికీ ఎన్యూమరేషన్ ఫారాలు ఇవ్వాలి

ఎల్లారెడ్డిపేట, జూన్ 25,ప్రభాత వార్త

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రం పరిధిలో పరిశీలఓటర్లు ఉన్న ప్రతి ఇంటింటికీ ఎన్యూమరేషన్ ఫారాలు తప్పనిసరిగా ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.ఎస్ఐఆర్ లో భాగంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని 71 వ పోలింగ్ కేంద్రం పరిధిలో బూత్ లెవల్ అధికారి ఎన్యూమరేషన్ ఫారాలు గురువారం పంపిణీ చేస్తుండగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఎన్యూమరేషన్ ఫారాలు తీసుకున్న పలువురితో మాట్లాడారు. ఎన్యూమరేషన్ ఫారంలో అన్ని వివరాలు నింపాలని, ప్రస్తుత పాస్ పోర్ట్ సైజ్ ఫోటో బీఎల్ఓలకు ఇవ్వాలని సూచించారు. ఈ నెల 30 వ తేదీ వరకు తమ పరిధిలో ఓటర్ జాబితాలో ఉన్న వారందరికీ ఎన్యూమరేషన్ ఫారాలు అందించాలని ఆదేశించారు. జూలై 24వ తేదీలోగా తీసుకోవాలని సూచించారు. ఓటర్లు ఫారాలు నింపడంలో సహాయం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. పరిశీలనలో ఆర్డీఓ శ్రీధర్ బాబు, తహసీల్దార్ సుజాత తదితరులు ఉన్నారు.

ముస్తాబాద్ మండల ఎంఈఓ గా అంబటి రవీందర్

ముస్తాబాద్ ప్రభాత వార్త:



ముస్తాబాద్ మండల నూతన ఇన్చార్జి ఎంఈఓ గా అంబటి రవీందర్ గురువారం బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలములో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి విద్యార్థుల సంఖ్య క్రమంగా పెంచడానికి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రజాప్రతినిధులు ఉన్నత అధికారులు అందరి సహకారముతో కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమములో ఎమ్మార్సీ సిబ్బంది, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం



ముస్తాబాద్ ప్రభాత వార్త:

ముస్తాబాద్ మండలం గూడెం గ్రామములో కొప్పు నర్సింలు నూతన ఇందిరమ్మ ఇళ్లు ను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యములో గురువారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ తాటిపెళ్లి శంకర్,ఆత్మ కమిటీ చైర్మన్ కొడం రాజిరెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిటినేని అంజన్ రావు,గూడెం గ్రామశాఖ అధ్యక్షులు సడిమెల బాలయ్య,పార్టీ సీనియర్ నాయకులు ఏళ్లగౌడ్,బందేలా పర్శరాములు,పులి విజయ్,బండ నరేందర్,అంజయ్య కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సామాజిక సేవలు అభినందనీయం

పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు భోగ చిన్న గంగాధర్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



నిరుపేద జగిత్యాల ప్రాంత ప్రజల కోసం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు భోగ చిన్న గంగాధర్ కొనియాడారు.లయన్స్ క్లబ్ ద్వారా నిర్వహించే ఉచిత కంటి ఆపరేషన్లు,మరి ఇతర సేవా కార్యక్రమాలకు తమ కార్యవర్గం తరఫున పూర్తి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని ఆయన స్పష్టం చేశారు.జగిత్యాల పట్టణ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో,పద్మశాలి సేవా సంఘం కార్యవర్గ సహకారంతో,కరీంనగర్ రేకుర్తికి చెందిన ప్రముఖ డాక్టర్ మాడేకర్ కంటి ఆసుపత్రి సంయుక్త నిర్వహణలో జగిత్యాల పట్టణంలో గురువారం భారీ ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ శిబిరానికి లయన్స్ క్లబ్ జోన్ చైర్పర్సన్ తాటిపాముల వినోద్ కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ప్రోగ్రాం చైర్పర్సన్స్గా బత్తుల ప్రదీప్,కట్ల శ్రీనివాస్,అడ్వకేట్ బుర్ర కిరణ్ గౌడ్ వ్యవహరించారు.ఈ శిబిరానికి నియోజకవర్గ నలుమూలల నుండి సుమారు 150 మంది కంటి వ్యాధిగ్రస్తులు హాజరుకాగా,రేకుర్తి కంటి హాస్పిటల్ నిపుణులైన వైద్య బృందం వారికి అత్యాధునిక పరికరాలతో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు.ఇందులో కంటి శుక్లాలు తీవ్రంగా ఉండి,అత్యవసరంగా ఆపరేషన్లు అవసరమైన 88 మంది రోగులను వైద్యులు గుర్తించారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ వడ్లగట్ట శంకర్ మాట్లాడుతూ ఆపరేషన్లకు ఎంపికైన 88 మంది రోగులను లయన్స్ క్లబ్ కు చెందిన ప్రత్యేక వాహనాలలో రేకుర్తి కంటి ఆస్పత్రికి తరలించినట్లు పేర్కొన్నారు.వీరికి శుక్రవారం ఉదయం ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు నిర్వహించి, శనివారం ఉదయం తిరిగి సురక్షి తంగా జగిత్యాలకు చేరవేస్తామని ఆయన వెల్లడించారు.పేదల కంటి వెలుగుల కోసం లయన్స్ క్లబ్ నిరంతరం శ్రమిస్తుందని కొనియాడారు.ఈ వినూత్న సేవా కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గుండేటి గంగాధర్,కోశాధికారి సామల శ్రీహరి, లయన్స్ ప్రతినిధులు దోపటి దేవదాస్,కొమ్మినేని మల్లేశం, చార్టర్ ప్రెసిడెంట్ శ్రీరాముల సుదర్శన్,వడ్లగట్ట గోపి,మానపురి శ్రీనివాస్,చిలక రాజన్న,పద్మశాలి సేవా సంఘం నాయకులు,లయన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన యోధులకు సన్మానం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త:

జగిత్యాల పట్టణం లోని భారత్ సురక్ష సమితి కార్యాలయంలో ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా పోరాడిన యోధులను భారత సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ సి స్ రాజు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో చీకటి రోజు 1975 జూన్ 25న అర్ధరాత్రి ఆనాటి ప్రధాని ఇందిరా గాంధీ తన పదవిని కాపాడుకోవడం కోసం ఎమర్జెన్సీ విధించిందనీ ,దేశ వ్యాప్తంగా పత్రిక స్వేచ్ఛను,వాక్ స్వాతంత్ర్యాన్ని హరించిన రోజునీ అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అరవ లక్షి మ్మ, సింగం భాస్కర్, వేముల పోచమల్లు, వేముల దేవరాజం,



గండ్ర ప్రవీణ్ రావు, ఆంజనేయులు, మ్యాన సుధాకర్, నారెందుల శ్రీనివాస్, బాపెట్టి దుబ్బరాజం, బోందుకురి శ్రీనివాస్, కొత్తాకొండ బాలన్నా, సిరిపురం గంగారాం , చిలుక రాజన్న తదితరులు పాల్గొన్నారు

సర్ కార్యక్రమంపై ఏజెంట్లు అప్రమత్తంగా వ్యవహరించాలి

జగిత్యాల టౌన్ ప్రభాతవార్త:



జగిత్యాల పట్టణంలో చేపట్టిన సర్ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గాజంగి నందయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సర్ కార్యక్రమంపై బి ఎల్ ఓ లు,బూత్ లెవెల్ ఏజెంట్లు అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రజలు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని అన్నారు .ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మానపురి మహేష్ జమున,మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు సిరిపురం మహేందర్, కన్వీనర్ చాంద్ పాషా, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ముఖేష్ కన్నా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బీజేవైఎం ఆధ్వర్యంలో యువ సమ్మేళనం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త

భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కార్యాలయంలో గురువారం బీజేవైఎం నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీజేవైఎం జగిత్యాల జిల్లా కన్వీనర్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ 12 సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా దేశవ్యాప్తంగా యువ సమ్మేళనం పేరుతో నిర్వహిస్తున్నటువంటి కార్యక్రమంలో భాగంగా తేదీఈ నెల 27 జగిత్యాల పట్టణంలో నిర్వహించడం జరుగుతుందన్నారు.



జగిత్యాల అర్బన్ మండల బీజేపీ ఉపాధ్యక్షుడిగా బింగిశెట్టి తిరుపతి నియామకం



జగిత్యాల,అర్బన్ ప్రభాతవార్త:

జగిత్యాల అర్బన్ మండల భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షుడిగా బింగిశెట్టి తిరుపతి నియమితులయ్యారు.పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తున్న ఆయన సేవా దృక్పథాన్ని గుర్తించిన అధిష్ఠానం ఈ బాధ్యతలను అప్పగించింది.ఈ మేరకు జగిత్యాల అర్బన్ మండల అధ్యక్షుడు గడ్డం రాంరెడ్డి తిరుపతికి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ నియామక ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని ఆయన ఈ సందర్భంగా ప్రకటించారు. మండల ఉపా ధ్యక్షుడిగా నియమితులైన అనంతరం బింగిశెట్టి తిరుపతి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఇంతటి కీలక బాధ్యతను అప్పగించిన పార్టీ నియో జకవర్గ, జిల్లా,మండల నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజాబాహుళ్యంలోకి తీసుకెళ్తూ, రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పునరుద్ఘాటించారు. అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ధీమా వ్యక్తం చేశారు.తిరుపతి నియామకం పట్ల స్థానిక బీజేపీ శ్రేణులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

జైలులో మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం

పోస్టర్ ఆవిష్కరణ....



జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంత ర్జాతీయ దినోత్స వాన్ని పురస్క రించుకొని జగిత్యాల స్పెషల్ సబ్ జైలులో గురువారం ప్రత్యేక అవగాహన కార్య క్రమం నిర్వహిం చారు. జైలు పర్యవేక్ష ణాధికారి మొగిలేష్ ఆధ్వ ర్యంలో మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలను వివరించే పోస్టరును ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జైలు పర్యవేక్షణాధికారి మొగిలేష్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు ఉపయోగించడం వల్ల మానసిక, శారీరక ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా అనేక ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. సమాజానికి పట్టిన పీడలా మారిన మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. అనంతరం ఖైదీలు, సిబ్బందితో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జైలు సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త



జాబితాపూర్ 12వ వార్డులో తీరిన చిరకాల విద్యుత్ సమస్య

ఎమ్మెల్యే ఆదేశాలతో తీరిన సమస్య

సర్పంచ్ వార్డు సభ్యురాలికి గ్రామస్థుల ఘన సన్మానం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామ 12వ వార్డులో దీర్ఘకాలంగా వేధిస్తున్న విద్యుత్ సమస్యకు ఎట్టకేలకు మోక్షం లభించింది. వార్డులోని ప్రధాన రహదారి వెంట కొత్త కరెంట్ స్తంభాలు లేకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన వార్డు సభ్యులు కందుల లావణ్య శేఖర్ గౌడ్, గ్రామ సర్పంచ్ ఫోన్ శెట్టి మహేష్‌లు చొరవ తీసుకున్నారు.గ్రామ ప్రజల ఇబ్బందులను నివారిస్తూ,అక్కడ నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని కోరుతూ జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్‌కు వారు వినతిపత్రం అందజేశారు.గ్రామస్థుల విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ తక్షణమే విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి, యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.శాసనసభ్యుల ఆదేశాలతో రంగంలోకి దిగిన విద్యుత్ శాఖ అధికారులు 12వ వార్డు పరిధిలో నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు ప్రక్రియను వేగంగా పూర్తి చేశారు.తమ వార్డు ప్రజల చిరకాల సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేసిన వార్డు సభ్యులు కందుల లావణ్య శేఖర్ గౌడ్, సర్పంచ్ ఫోన్ శెట్టి మహేష్‌లకు గ్రామ ప్రజలు, యువకులు,పెద్దలు ఘనంగా సన్మానం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు.గ్రామాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న ప్రజాప్రతినిధుల తీరుపై హర్షం వ్యక్తం చేశారు.కాగా,ప్రజా సమస్యల పరిష్కారంలో తామెప్పుడూ ముందుంటామని, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ ధ్యేయమని వార్డు సభ్యులు ఈ సందర్భంగా ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కందనకుంట గ్రామంలో ఘనంగా పోచమ్మ బోనాలు

వరుణుడి కరుణ కోసం గ్రామస్తుల వేడుకోలు!

బీర్‌పూర్ ప్రభాతవార్త.జగిత్యాల జిల్లా, బీర్ పూర్ మండలం, కందనకుంట గ్రామంలో గ్రామ సర్పంచ్ నరసయ్య ఆధ్వర్యంలో గ్రామస్తులు పోచమ్మ బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. విత్తనాలు విత్తే సమయం దగ్గరపడుతున్నా వర్షాలు కురవక రైతులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో, వరుణ దేవుడిని ప్రార్థిస్తూ గ్రామస్తులంతా కలిసి ఈ వేడుకను నిర్వహించారు. ప్రతి సంవత్సరం బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం తమ అనాది ఆచారమని, ఇలా చేయడం వల్ల వర్షాలు కురుస్తాయని తమకు బలమైన నమ్మకం ఉందని సర్పంచ్ నరసయ్య తెలిపారు. తమ నమ్మకాన్ని నిజం చేస్తూ, ఈ ఏడాది కూడా బోనాల పండుగ జరుపుకున్న వెంటనే వర్షం కురవడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామంలోని పిల్లలు, పెద్దలు అందరూ సంప్రదాయ దుస్తులు ధరించి, మేళతాళాలు, కోలాటాలు, పాటలు మరియు నృత్యాలతో ఊరంతా పండుగ వాతావరణాన్ని తీసుకువచ్చారు. పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి, గ్రామం సుభిక్షంగా ఉండాలని, రైతులు పండించే పంటలు పాడిపంటలతో పుష్కలంగా ఉండాలని, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా సంతోషంగా ఉండాలని గ్రామస్తులంతా ఏకతాటిపై నిలిచి మొక్కులు సమర్పించుకున్నారు. ఈ పండుగ వేడుకలు గ్రామంలో అంగరంగ వైభవంగా ముగిశాయి.



ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి..

పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలి..

కలెక్టర్ చిత్రా మిశ్రా.

.కరీంనగర్లో ఎస్ఐఆర్ ప్రక్రియ పర్యవేక్షణ...

.కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా, వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా,అధికారులను ఆదేశించారు. బీఎల్వోలు, సూపర్వైజర్లు ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ ప్రక్రియ పకడ్బందీగా పారదర్శకంగా నిర్వహించాలని ఎలాంటి తప్పిదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. గురువారం కరీంనగర్ నగరంలోని 46వ డివిజన్ ప్రగతినగర్ ప్రాంతంలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియను కలెక్టర్ చిత్రా మిశ్రా, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్తో కలిసి పరిశీలించారు. బీఎల్వోలు ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, ఓటర్ల వివరాల సేకరణ చేపడుతున్న తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ఏ విధంగా నిర్వహిస్తున్నారు...ఎన్ని గంటలకు ప్రారంభించారు, కార్యాచరణ ప్రణాళిక ఎలా రూపొందించుకుంటున్నారు. త్వరగా పూర్తి చేయడానికి ఏం చర్యలు తీసుకుంటున్నారు అని జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ప్రజలకు తగిన అవగాహన కల్పిస్తూ ప్రణాళిక ప్రకారం ముందుకు సాగితే ప్రక్రియ వేగంగా పూర్తవుతుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ ఓటర్లతోనూ మాట్లాడారు. బీఎల్వోలు, సూపర్వైజర్లు విధుల నిర్వహణలో ఎదురయ్యే ఇబ్బందులను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించుకుంటే కార్యక్రమం సాఫీగా, ప్రశాంతంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. అవసరమైతే ఇతర శాఖల సిబ్బందిని కూడా ఈ ప్రక్రియలో భాగస్వామ్యం చేస్తామని కలెక్టర్ తెలిపారు. మహిళా సంక్షేమ, రెవెన్యూ, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు, సిబ్బంది సేవలను కూడా వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఒక నిర్దిష్ట షెడ్యూల్, ప్రణాళిక ప్రకారం ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలను అందజేయాలని, అర్హులైన ప్రతి ఓటరుకు సమాచారం చేరేలా చూడాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారిస్తోందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ అర్బన్ తహసిల్దార్ రాజేష్, సంబంధిత అధికారులు, సూపర్వైజర్లు, బీఎల్వోలు పాల్గొన్నారు.



ఓటర్ సవరణ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

కమీషనర్ ప్రఫుల్ దేశాయ్

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

ఓటర్ జాబితాను పక్కాగా రూపొందించడంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్ ప్రక్రియ కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభమైంది. గురువారం నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. నగరంలోని అర్బన్ తాసిల్దార్ కార్యాలయంలో అర్బన్, రూరల్, కొత్తపల్లి ఎమ్మార్వోలు, రెవెన్యూ అధికారులు సిబ్బంది తో సమీక్షా సమావేశం నిర్వహించారు. నగరపాలక సంస్థ పరిధిలో ప్రారంభమైన సర్ ప్రక్రియ, బూత్ లెవల్ అధికారులు చేపట్టాల్సిన ఇంటింటి సర్వే, ఓటర్ సమగ్ర సవరణ ప్రక్రియలో చేపట్టాల్సిన నియమ నిబంధనలు,తదితర కీలక అంశాల పై ఎమ్మార్వో అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ఓటర్ సవరణ ప్రక్రియ, దరఖాస్తు ఫాంల పంపిణీ తదితర విషయాల పై పలు సూచనలు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. అనంతరం బి ఎల్ ఓ అధికారులకు ఓటర్ సవరణ కిట్లు, పంపిణీ చేశారు. నగరంలో పలు ప్రాంతాలను సందర్శించి ఓటర్ సమగ్ర సవరణ ప్రక్రియను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి పరిశీలించారు. ఎమ్మార్వో అధికారులతో పాటు బిఎల్ఓ సూపర్ వైజర్లకు కీలక సూచనలు చేస్తూ... ఆదేశాలు జారీ చేశారు. సందర్భంగా క్షేత్రస్థాయిలో ఎలాంటి తప్పులు దొర్లకుండా ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఓటర్ సమగ్ర సవరణ ఫాంల పంపిణీ, ఇంటింటి సర్వే సమర్థవంతంగా జరగాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఓటర్ సమగ్ర సవరణ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఇంటికి రెండు చొప్పున ఓటర్ సవరణ దరఖాస్తు ఫాంలను అందజేయాలని సూచించారు. దరఖాస్తు ఫాంల పంపిణీ అనంతరం వివరాల నమోదుకు సంబంధించి బూత్ లెవల్ అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి రోజు భూత్ లెవల్ లో ఎన్ని దరఖాస్తు ఫాంలు పంపిణీ చేస్తున్నారో వాటి వివరాలను ఎక్సెల్ షీట్ లో నమోదు చేయాలని ఆదేశించారు. అర్హులైన వారందరినీ ఓటర్లుగా నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నగర పరిధిలో ఎవరూ ఓటు హక్కు కోల్పోకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. డబుల్ ఓటర్స్, డూప్లికేట్ ఓటర్లు, మరణించిన ఓటర్ల గుర్తించి తొలగించాలని అన్నారు. ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓటు హక్కు ఉండటం, అలాగే మరణించిన వ్యక్తి ఓటర్ జాబితా లో ఉండటం అన్న విషయాల పై ప్రత్యేక దృష్టి పెట్టి పర్యవేక్షణ చేయాలన్నారు. అలాంటి ఓట్లను నిబంధనల ప్రకారం తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఒక కుటుంబానికి చెందిన ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చేలా చూసుకోవాలని, చిరునామాల మార్పులను క్షుణ్ణంగా పరిశీలించి సవరించాలని సూచించారు. యువ ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క యువతీ, యువకులను ఓటరుగా నమోదు చేయాలని ఆదేశించారు. ఓటర్ సమగ్ర సవరణ ప్రక్రియ పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. బిఎల్ఓ లకు అవసరమైన ఫారాలతో పాటు 17 వస్తువులతో కూడిన కిట్లను అందజేశామన్నారు. వారు ఇంటి సందర్శనలో ప్రతి ఓటర్ కు రెండు ఫారాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. నగర వ్యాప్తంగా 1200 నుండి 1500 ఓటర్లకు ఒక బూత్ లెవల్ అధికారులను నియమించి ఓటర్ సమగ్ర సవరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ నియమ నిబంధనలను అనుసరించి ఓటర్ సమగ్ర సవరణ ప్రక్రియలో ప్రత్యేక జాగ్రత్త చర్యలు చేపట్టి, పక్కా ఓటర్ జాబితాను రూపొందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జూన్ 25 నుండి జులై 24 వరకు పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, జూలై 24 ముసాయిదా ఓటర్ల జాబితా, జూలై 31 న అభ్యంతరాల స్వీకరణ, జూలై 31 నుండి ఆగస్టు 30 వరకు అభ్యంతరాల పరిష్కారం, జూలై 31 నుండి సెప్టెంబర్ 28 ఓటర్ తుది జాబితాను ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఓటర్ సవరణ (సర్) ప్రక్రియకు నగర ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మార్వోలు, రెవెన్యూ అధికారులు సిబ్బంది, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.



గడువులోగా పెండింగ్ పనులు పూర్తి చేయండి

అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జిల్లావ్యాప్తంగా మంజూరైన అభివృద్ధి పనులు (సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీవో భవనాలు, ప్రహరీ, కిచెన్ షెడ్లు) వేగవంతం చేసి వెంటనే ఈనెల 30 లోగా పూర్తిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఈజీఎస్ పెండింగ్ పనులపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈజీఎస్ కింద మంజూరైన పనులు సత్వరం పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు సమన్వయంతో ముందుకు సాగుతూ గడువు తేదీలోగా నిర్దేశించిన లక్ష్యం చేరుకోవాలన్నారు. మంజూరైన పనులు ఆపకుండా తక్షణం గ్రౌండింగ్ చేసి ప్రారంభించాలన్నారు. ఈ సందర్భంగా మండలాల వారీగా జరుగుతున్న పనుల వివరాలు ఏఈలని అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలోమస్టర్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.సమావేశంలో డీఆర్డిఓ గీత, పంచాయతీరాజ్ ఈఈ జనార్ధన్, అదనపు డీఆర్డీఓలు, జిల్లాలోని ఆరు సబ్ డివిజన్ల పంచాయతీరాజ్ డీఈలు, 15 మండలాల ఏఈలు పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త



ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ చుట్టూ ప్రహరీ నిర్మాణం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

నగరంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ చుట్టూ నూతన ప్రహరీ గోడ (కాంపౌండ్ వాల్) నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన జరిగింది. మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న ఈ నిర్మాణ పనులకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, సీపీ గౌష్ ఆలం స్థానిక కార్పొరేటర్ టింకు, కార్పొరేటర్ రవీందర్ సింగ్ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ.. నగరంలో శాంతిభద్రతలతో పాటు ట్రాఫిక్ నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తున్న ట్రాఫిక్ పోలీస్ స్టేషన్కు మౌలిక వసతుల కల్పనలో భాగంగా మున్సిపల్ నిధులతో ఈ ప్రహరీ గోడను నిర్మిస్తున్నట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను మరింత సురక్షితంగా, సుందరంగా తీర్చిదిద్దేందుకు ఈ నిర్మాణం దోహదపడుతుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లోనూ పోలీస్ శాఖకు, మున్సిపల్ కార్పొరేషన్కు మధ్య ఇదే రకమైన సమన్వయం కొనసాగుతుందని స్పష్టం చేశారు.శంకుస్థాపన కార్యక్రమం అనంతరం, నిరంతరం రోడ్లపై ఉంటూ ఎండ, ధూళిని లెక్కచేయక విధి నిర్వహణలో నిమగ్నమయ్యే ట్రాఫిక్ అధికారులు, సిబ్బంది సంక్షేమం కోసం ఒక మంచి కార్యక్రమాన్ని చేపట్టారు. సిబ్బంది కంటి ఆరోగ్య రక్షణకై సీపీ గౌష్ ఆలం చేతుల మీదుగా ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి చలువ కళ్ళజోళ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ యాదగిరి స్వామి, ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్లు సంజీవ్, అంజయ్య, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



వైభవంగా భక్తాంజనేయ ఆలయ ధ్వజస్థంభ ప్రతిష్టోత్సవం

శిఖర ప్రతిష్ట, గణపతి, నాగదేవత, నవ విగ్రహాల ప్రతిష్టాహజరైన భక్తజనం

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని హనుమాన్ నగర్ లోని శ్రీ శంఖు చక్ర ఆదిపెరుమాండ్ల భక్త ఆంజనేయస్వామి ఆలయ పున నిర్మాణం ప్రారంభోత్సవ కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. మూడు రోజులుగా కొనసాగిన వేడుకల్లో భాగంగా చివరగా ఈ రోజున యజ్ఞాచార్యులు శ్రీమాన్ వానమామలై పవన్ కుమార్ ఆచార్యులు నిర్వాహణలో గణపతి, నాగదేవత, నవ విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమంతోపాటు శిఖర ప్రతిష్ట, ధ్వజస్థంభ ప్రతిష్ట కార్యక్రమాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. యజ్ఞాచార్యులతోపాటు ఆలయ ప్రధాన అర్చకులు తిరునగిరి వెంకటాద్రి స్వామి, తిరునగిరి చక్రధరస్వామి, సహాయ అర్చకులు లక్ష్మీ శ్లవర్ధన్, హర్షవర్ధన్, విష్ణువర్ధన్ లచో మంత్రోచ్చరణల మధ్య పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు కోరిన కోర్కెలు తీర్చే ఆలయంగా పేరున్న భక్తాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులతోపాటు గ్రామస్తులు, చుట్టు పక్కన గ్రామాల భక్తులు, కరీంనగర్ భక్తులు భాగస్వాములై ఆలయాన్ని సుందరంగా నిర్మించారు. ప్రతిష్టోత్సవంలో భాగంగా ఈ రోజు ఉదయం నుండి ప్రత్యేక పూజలు చేశారు. ఈ రోజున ఉదయం గణపతి, నాగదేవత, నవగ్రహ విగ్రహ, యంత్ర ప్రతిష్ట, ధ్వజస్తంభ, శిఖఱ ప్రతిష్ట కార్యక్రమాలను ఘనంగా కన్నుల పండువగా నిర్వహించారు. ప్రతిష్ట అనంతరం ఆలయ కమిటీని, భక్తులకు యజ్ఞాచార్యులు ఆశీర్వచనాలు అందించి తీర్థ ప్రసాద వితరణ, గావించారు. ఆలయ నిర్మాణానికి ఐదుగుంటల స్థలాన్ని విరాళంగా అందించిన మున్ననూరి రాంకిషన్ రావుకి వారి కుమారులకు ఆలయ కమిటీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆలయ ఆవరణలో అన్నప్రసాత వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గంకిడి లక్ష్మారెడ్డి,ఆలయ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శితో పాటు పాలకవర్గం, సభ్యులు.



పల్స్ పోలియో విజయవంతానికి పీహెచ్‌సీలో శిక్షణ: డా. నాగరాజు

కమలాపూర్: ప్రభాత వార్త.

రాబోయే ఆదివారం, జూన్ 26న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒకరోజు అవగాహన, శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ నాగరాజు ఈ కార్యక్రమానికి నేతృత్వం



వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ, "ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలి. సమాజాన్ని పోలియో రహితంగా మార్చే బాధ్యత మనందరిపై ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో ఏ ఒక్క పిల్లవాడు కూడా చుక్కలు వేసుకోకుండా మిగిలిపోకూడదు" అని సిబ్బందికి స్పష్టం చేశారు.శిక్షణా శిబిరంలో సిబ్బందికి పోలియో వ్యాక్సిన్ పంపిణీ విధానం, కోల్డ్ చైన్ పద్ధతిలో వ్యాక్సిన్ నిల్వ, ఇంటింటి సర్వే నిర్వహణ, మార్కింగ్ విధానంపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ఇట్టి కార్యక్రమంలో!!పల్స్ పోలియోను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు చేసేందుకు పల్లె దవాఖాన వైద్యాధికారులు, పర్యవేక్షకులు, ఏఎన్ఎంలు, ఎంపీహెచ్ఏ, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, స్వచ్ఛంద సేవకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.కార్యక్రమంలో డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో ముందస్తుగా విస్తృత ప్రచారం చేపట్టాలని, పోలియో చుక్కల ఆవశ్యకతపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు.

టేకుర్తి మోడల్ స్కూల్ లో స్పాట్ అడ్మిషన్లు.

.ఇల్లందుకుంట, ప్రభాతవార్త:

హుజూరాబాద్ నియోజకవర్గం ఇల్లందకుంట మండలంలోని టేకుర్తి ఆదర్శ పాఠశాలలో ఈ విద్యా సంవత్సరానికి (2026 27) ఖాళీగా ఉన్న సీట్లకు ఈనెల 27 మరియు 29 తేదీలలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ డి.అయిలయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరో తరగతి నుండి ఇంటర్ వరకు మిగిలిన సీట్లకు ఇల్లందకుంట, జమ్మికుంట మండలాలలోని ఆసక్తిగల విద్యార్థులు సంబంధిత ధ్రువపత్రాలతో పాఠశాలకు హాజరై ఆఫ్ లైన్ ద్వారా అడ్మిషన్ తీసుకోవాలన్నారు. ఆంగ్ల మాధ్యమంలో విశాలమైన తరగతి గదులలో, డిజిటల్ బోర్డుల ద్వారా విద్యా బోధన ఉంటుందన్నారు. ఆధునిక వసతులతో కూడిన సైన్స్ ల్యాబులు ఉన్నాయని, తొమ్మిది, పదవ తరగతి ఇంటర్ చదివే బాలికలకు హాస్టల్ వసతి ఉందన్నారు. విశాలమైన ఆట మైదానం, ఒకేషనల్ కోర్సులు కలవని ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని ప్రిన్సిపల్ పేర్కొన్నారు.

సిపిఎం మండల కార్యదర్శిగా జక్కుల రమేష్ ఎన్నిక...

జమ్మికుంట / హుజూరాబాద్, ప్రభాతవార్త:

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం పార్టీ జమ్మికుంట మండల కార్యదర్శిగా జక్కుల రమేష్ యాదవ్ ఎన్నికయ్యారు. గురువారం ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జమ్మికుంట మండల జనరల్ బాడీ సమావేశం కామ్రేడ్ వడ్లూరి కిషోర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరు వాసుదేవ రెడ్డి హాజరయ్యారు. నూతనంగా ఎన్నికైన జక్కుల రమేష్ మాట్లాడుతూ మండల కార్యదర్శిగా తనను ఎంపిక చేసిన జిల్లా నాయకత్వానికి, మండల నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జమ్మికుంట మండలంలో పార్టీని, ప్రజాసంఘాలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నీ అమలయ్యేంతవరకు పోరాటాలు నిర్వహిస్తామన్నారు. మండలంలో ప్రజానీకం అనేక సమస్యలతో నతమతమవుతున్నారని, సమస్యల పరిష్కారం కొరకు మండల కమిటీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు కొప్పుల శంకర్, మండల కమిటీ సభ్యులు దండిగారి సతీష్, కన్నం సదానందం, గడ్డం శోభన్, రావుల ఓదెలు, దాసరి మొగిలి, మండల నాయకులు, మధునయ్య, పోచయ్య, చేలిక ప్రసాద్, రాచపల్లి ఐలయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.



శ్రీ సాయి దివ్యాంగ బాలికల వసతి గృహానికి రూ60 వేల విలువ గల సామాగ్రి వితరణ...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట పట్టణములోని ప్రముఖ వ్యాపారి చిదురాల అనిల్ కుమార్, సరిత దంపతుల కుమారులు ఆశిష్,మనీష్ అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా పనిచేస్తున్నారు. జమ్మికుంట పట్టణంలోని మారుతి నగర్ లో



గల సాయి ఆశ్రమంలో దివ్యాంగ బాలికలకు మంచాలు లేవని తెలుసుకొని, రూ60 వేల విలువ గల,పది ఐరన్ మంచాలు, పది పరుపులు,పది దిండ్లు.20 బెడ్ షీట్స్ ను వితరణ చేశారు. దివ్యంగా బాలికలకు ఇలాంటి సామాగ్రి వితరణ చేసినందులకు మాకు చాలా ఆనందంగా, సంతోషంగా ఉందని,ముునుముందు కూడా దివ్యంగా బాలబాలి కలకు తగు సహకారాన్ని అందిస్తామని, చిదురాల ఆశిష్, మనీష్ తెలియజేశారు.ఇంత మంచి సహకారాన్ని మా దివ్యాంగ బాలికలకు అందించినందుకు చిదురాల అనిల్ కుమార్ కుటుంబానికి పేరెంట్స్ కమిటీ తరఫున ఆశ్రమ వ్యవస్థాపకులు సూత్రపు వచ్చి రాములు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ కోశాధికారి శాంతాదేవి, చిదురాల అనిల్,సరిత ఆశ్రమ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న కౌన్సిలర్ రాము..

జమ్మికుంట / హుజూరాబాద్, ప్రభాతవార్త:

ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాటను కౌన్సిలర్ నిలబెట్టుకుంటున్నాడు. హుజూరాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట మున్సిపాలిటీకి చెందిన 9వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ పొనగంటి రాము పురపాలక సంఘం ఎన్నికల సమయంలో వార్డు ప్రజలకు ఆడబిడ్డల వివాహాలకు అండగా నిలుస్తానని వార్డులో ఆడపిల్ల పెండ్లి కి పదివేల రూపాయలు, ఆడపిల్ల పుడితే రూ 5000 రూపాయలు ఫిక్స్ చేసి బాండ్ ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటను తూచా తప్పకుండా నిలబెట్టుకుంటున్నాడు. గురువారం 9వ వార్డుకు చెందిన నరిగె అశోక్ రజిత దంపతుల కుమార్తె రచన వివాహానికి, వార్డ్ కౌన్సిలర్ పొనగంటి రాము ఆయన సతీమణి పొనగంటి స్వప్న తో పెళ్లికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి రూ 10016 రూపాయలు అందజేశారు. అనంతరం కౌన్సిలర్ రాము మాట్లాడుతూ మాట ఇస్తే తప్పను ఇచ్చిన మాట ప్రకారము కట్టుబడి ఉంటానని అన్నారు. వార్డులోని ఇకముందు ఏ ఆడబిడ్డ పెళ్లి అయినా, అమ్మాయి జన్మించిన, వార్డులోని ప్రజలకు ఏ ఆపద వచ్చిన వారి వెంటే ఉండి వారి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డులోని యువకులు, మిత్రులు పలువురు పాల్గొన్నారు.



179వ పోలింగ్ స్టేషన్ పరిశీలించిన తహసిల్దార్ గడ్డం సుధాకర్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

సర్(స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రోగ్రాం గురువారం నుండి ప్రారంభం కాగా జమ్మికుంట మండల తహసిల్దార్ గడ్డం సుధాకర్ 179వ పోలింగ్ స్టేషన్ ను పరిశీలించారు.సర్వే నిర్వహిస్తున్న బిఎల్ఓ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో గిరధావర్ గడ్డం శంకర్,బిఎల్ఓ లు తదితరులు పాల్గొన్నారు.



హుజూరాబాద్ వార్త



జమ్మికుంట తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన గడ్డం సుధాకర్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట మండల తాసిల్దార్ గా గడ్డం సుధాకర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు.జమ్మికుంట తహసిల్దార్ గా విధులు నిర్వహించిన నల్ల వెంకట్ రెడ్డి ఆర్డీవో గా పదోన్నతి పొంది ఇక్కడి నుండి బదిలీపై వెళ్లారు.అప్పటినుండి ఇన్చార్జి తహసిల్దారుగా ఇల్లందకుంట మండల తహసిల్దార్ భాస్కర్ విధుల్లో కొనసాగారు.కాగా ఇప్పుడు గడ్డం సుధాకర్ పూర్తిస్థాయి నూతన తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసిల్దార్ గడ్డం సుధాకర్ కు తహసిల్దార్ కార్యాలయం ఉద్యోగులు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు గడ్డం శంకర్, సత్యనారాయణ, మహిళా ఉద్యోగులు, కార్యాల్నయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమర్జెన్సీ ని ఎదిరించి జైలులో ఆర్ఎస్ఎస్ శాఖలు నడిపాం..

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

దేశంలో ఎమర్జెన్సీ సమయంలో ఆర్ఎస్ఎస్ పై నిషేధం విధించినప్పటికీ వాటికి భయపడకుండా ఒక కార్యకర్త (స్వయంసేవక్) గా సమాజంలో హిందూ ధర్మ స్థాపనకై దేశం శాంతి భద్రతలకై ఒక కార్యకర్తగా నిరూపించి



ప్రభుత్వాన్ని ఎదిరించి సుమారు మూడు నెలలు జైలు జీవితం గడపమని ఇప్పుడు నరేంద్ర మోడీ ప్రభుత్వం హయాంలో మాకు చాలా సంతోషంగా ఉందని జమ్మికుంటకు చెందిన మంతెన శ్రీమన్నారాయణ , హుజురాబాద్ కు చెందిన కొమురవెల్లి సదానందంలు గురువారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ ఎస్ ఎస్ అంటే హిందూ ధర్మం పరిరక్షణకు పని చేసేది తప్ప, దేశాన్ని ముక్కలు చేసేది కాదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, మాజీ మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ శ్రీనివాస్, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పెద్దలు గుత్తికొండ రాజశేఖర్, ఆవాల రాజారెడ్డి, దాసరి రవీందర్, బుర్ర శివయ్య, కేతపల్లి మాధవరెడ్డి, ఎక్కడి రఘుతం రెడ్డి, గుడి కందుల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్, సోషల్ మీడియా వ్యసనాలకు దూరంగా ఉండాలి

గంజాయి రహిత తెలంగాణ నిర్మాణంలో
విద్యార్థుల భాగస్వామ్యం అవసరం
పెద్దపల్లి డీసీపీ బి రామ్ రెడ్డి

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



డ్రగ్స్, సోషల్ మీడియా వ్యసనాలకు దూరంగా ఉండాలని పెద్దపల్లి డీసీపీ బి రామ్ రెడ్డి అన్నారు. గురువారం రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్, గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై గోదావరిఖనిలోని ఉప్పర సంఘం ఫంక్షన్ హాల్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల, కాకతీయ జూనియర్ కళాశాల, కృష్ణవేణి జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డీసీపీ బి రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.పెద్దపల్లి డీసీపీ బి రామ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని మాదకద్రవ్యాల రహితంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ దశ అత్యంత కీలకమైన మలుపని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఉన్నత స్థాయికి చేరుకోవాలనే ఆశయంతో విద్యను అందిస్తున్నారని, విద్యార్థులు ఆ నమ్మకాన్ని నిలబెట్టే విధంగా కష్టపడి చదవాలని సూచించారు. ప్రతి వ్యక్తి సమాజంలో మంచి గుర్తింపు, గౌరవప్రదమైన స్థానం సంపాదించుకోవాలని, మాదకద్రవ్యాల వంటి చెడు అలవాట్ల కారణంగా తమ భవిష్యత్తును ప్రమాదంలో పడేయకూడదని అన్నారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండటమే కాకుండా, మాదకద్రవ్యాల బారిన పడిన స్నేహితులు, పరిచయస్తులు లేదా పొరుగువారి గురించి పోలీసులకు సమాచారం అందించడం కూడా ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. డ్రగ్స్ వినియోగం లేదా అక్రమ రవాణా గురించి సమాచారం తెలిసిన వెంటనే 100 లేదా 1908 హెల్ప్‌లైన్ నంబర్లకు సమాచారం అందించాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. గోదావరిఖని ఏసీపీ ఎం రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలు, సోషల్ మీడియా వ్యసనాలు, ఇతర అనారోగ్యకర అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు విద్యపై దృష్టి సారించి తమ నైపుణ్యాలను పెంపొందించుకొని ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. ఇంటర్మీడియట్ అనంతరం యువతకు అనేక ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉంటాయని, వాటిని సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని అన్నారు. విద్యార్థులు సెల్‌ఫోన్‌లు, సోషల్ మీడియాను అవసరమైన మేరకే వినియోగించాలని సూచించారు. సోషల్ మీడియా రీల్స్, అనవసర చాటింగ్ వంటి వాటిపై సమయాన్ని వృథా చేయకుండా విద్య, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్‌టౌన్ ఎస్ ఐలు మనోహర్, అనూష, విభిన్న కళాశాలల డైరెక్టర్లు, ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా సమగ్ర పరిశీలనే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లక్ష్యం

పెద్దపల్లి ఆర్డీఓ గంగయ్య వెల్లడి
మున్సిపల్ కార్యాలయంలో అధికారులకు అవగాహన సదస్సు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ఓటరు జాబితాలను సమగ్రంగా పరిశీలించడమే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) ముఖ్య లక్ష్యమని పెద్దపల్లి ఆర్డీఓ గంగయ్య తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పెద్దపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా జూన్ 25, 2026 గురువారం నుండి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఉదయం అధికారులకు, సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్డీఓ గంగయ్య మాట్లాడుతూ అర్హులైన ప్రతి పౌరునికి ఓటు హక్కు కల్పించడం, జాబితాలోని తప్పులను సరిచేయడంతో పాటు అనర్హుల పేర్లను తొలగించడమే ధ్యేయంగా ఈ ప్రత్యేక కార్యక్రమం కొనసాగుతుందని వివరించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఈ ప్రక్రియకు సహకరించి ఓటరు జాబితా విజయవంతానికి కృషి చేయాలని కోరారు. ఓటర్ల నమోదు, సవరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. వార్డు ఆఫీసర్లు సూపర్వైజర్లుగా వ్యవహరిస్తూ, బూత్ లెవెల్ అధికారులకు (బీ ఎల్ ఓలు) నిరంతరం క్షేత్రస్థాయిలో సహకరించాలన్నారు. అర్హులైన ఓటర్ల ఓట్లను ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించడం జరగదని, ఓట్ల తొలగింపుపై సామాజిక మాధ్యమాల్లో వచ్చే ఎలాంటి అపోహలను, పుకార్లను ప్రజలు నమ్మవద్దని ఆయన స్పష్టం చేశారు. పెద్దపల్లి ఎమ్మార్వో రాజయ్య మాట్లాడుతూ ఓటర్ల నమోదు సమయంలో ప్రతి ఒక్కరి వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. అనంతరం ఈ ప్రక్రియపై బూత్ లెవెల్ అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ అవగాహన, శిక్షణా కార్యక్రమంలో ఆర్డీఓ గంగయ్య, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఎమ్మార్వో రాజయ్యలతో పాటు వార్డు ఆఫీసర్లు, బూత్ లెవల్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

తహసీల్దార్ బషీరుద్దీన్
అర్హులైన ఓటర్లందరి పేర్లు నమోదు చేయాలి
ఇంటింటి ఓటరు సర్వేను తనిఖీ చేసిన తహసీల్దార్

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సుల్తానాబాద్ తహసీల్దార్ బషీరుద్దీన్ అన్నారు. గురువారం పట్టణంలోని యాదవ్‌నగర్ పోలింగ్ కేంద్ర పరిధిలో బీఎల్‌వో అరుణ నిర్వహిస్తున్న ఇంటింటి ఓటరు సర్వేను ఆయన పరిశీలించి ఓటర్ల వివరాల సేకరణ తీరును తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 25 నుంచి జూలై 24 వరకు నిర్వహించే ఎస్ఐఆర్ కార్యక్రమంలో అర్హులైన ప్రతి పౌరుడు తమ వివరాలను నమోదు చేయించుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో అర్హులైన వారి పేర్లు చేర్చడంతో పాటు అనర్హుల పేర్ల తొలగింపునకు ఈ కార్యక్రమం దోహద పడుతుందని తెలిపారు. బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరిస్తున్నందున ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు.అనంతరం మండలంలోని సుద్దాల, రేగడి మద్దికుంట తదితర గ్రామాల్లో కొనసాగుతున్న ఎస్ఐఆర్ సర్వే ప్రక్రియను కూడా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జీపీఓ మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జూలపల్లిలో పోలీసుల స్పెషల్ డ్రైవ్

రూల్స్ పాటించకపోతే కఠిన చర్యలు
వాహనాల తనిఖీ చేపట్టిన ఎస్ఐ బి. మల్లేష్

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో గురువారం ప్రత్యేక వాహన తనిఖీ డ్రైవ్‌ను ఎస్ఐ మల్లేష్‌ఆధ్వర్యంలో పోలీ సులు నిర్వహించారు.ఈ సంద ర్భంగా ప్రధాన రహదారులపై వెళ్లే ద్విచక్ర వాహనాలను ఆపి పత్రాలను క్షుణ్ణంగా పరిశీలిం చారు.వాహనదారులు తప్పని సరిగా డ్రైవింగ్ లైసెన్స్,రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్,ఇన్సూ రెన్స్,పొల్యూషన్ సర్టిఫికెట్ వంటి అన్ని సంబంధిత పత్రాలను తమ వద్ద ఉంచుకోవాలని ఎస్ఐ సూచించారు.ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ముఖ్యంగా నంబర్ ప్లేట్లను టాంపరింగ్ చేయడం,ఫ్యాన్సీ నంబర్లు ఏర్పాటు చేయడం,నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను నడపడం చట్టరీత్యా నేరమని తెలిపారు.అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపించే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు.హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం అతివేగం,ట్రిపుల్ రైడింగ్,మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి ఉల్లంఘనలను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమన్నారు.ప్రజల ప్రాణాల భద్రతే పోలీసుల లక్ష్యమని,ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.ఈ ప్రత్యేక తనిఖీల్లో పలువురు వాహనదారులకు అవగాహన కల్పించడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించినట్లు తెలిపారు.

పెద్దపల్లి వార్త

డ్రగ్స్‌కు దూరంగా ఉంటేనే ఉజ్వల భవిష్యత్తు

పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి

ఎన్టీపీసీ,ప్రభాతవార్త:



మాదకద్రవ్యాల వినియోగం యువత జీవితాలను నాశనం చేస్తోందని, డ్రగ్స్ బారిన పడిన వారు తమ భవిష్యత్తును కోల్పోతున్నారని పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి పేర్కొన్నారు.జూన్ 26న నిర్వహించనున్న మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా రామగుండంలోని సెయింట్ జోసెఫ్ విద్యా సంస్థలో గురువారం యాంటీ డ్రగ్ అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రామగుండం ఏసీపీ మడత రమేష్, సీఐ కృష్ణ కుమార్, ఎస్సై సంధ్యారాణి, విశ్వభారతి విద్యాసంస్థల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్, హెడ్‌మాస్టర్ తిరుపతి గౌడ్, నోయల్ జోసెఫ్, ఆశాలత తదితరులు పాల్గొన్నారు.సదస్సులో సెయింట్ జోసెఫ్ మరియు నవోదయ పాఠశాలల విద్యార్థులకు డ్రగ్స్ వినియోగం వల్ల గుండె, ఊపిరితిత్తులు, కాలేయం వంటి ముఖ్య అవయవాలకు కలిగే నష్టాలను సవివరంగా వివరించారు. మాదకద్రవ్యాలకు బానిసలైన యువత తమ జీవితాలను, కుటుంబాల ఆశలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే నేటి విద్యార్థులు మొబైల్ ఫోన్లను అధికంగా వినియోగించడం వల్ల చదువులపై దృష్టి కోల్పోయి భవిష్యత్తును దెబ్బతీసుకుంటున్నారని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు, విద్యాసంస్థల యాజమాన్యం, అధ్యాపక బృందం విద్యార్థులకు అవగాహన కల్పించి, మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

వడ్కపూర్ రైతు వేదికలో విత్తన మేళా



జూలపల్లి,ప్రభాతవార్త:జూలపల్లి మండలం వడ్కపూర్ గ్రామంలో గురువారం రోజున రైతు వేదిక నందు" రైతు వేదికలలో విత్తన మేళా" కార్యక్రమాన్ని మండల వ్యవ సాయ అధికారిణి టి. ప్రత్యూష నిర్వహించారు.ఈ సందర్భంగా ఏవో ప్రత్యూష మాట్లాడుతూ యూరియా బుకింగ్ విధానం,ఎల్ నినో ప్ర భావం వల్ల కలిగే వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకొని రైతులు ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలని సూచించారు.అదేవిధంగా కొత్తగా పాస్ బుక్ వచ్చిన రైతులు రైతు భరోసా కోసం తమ తమ క్లస్టర్ పరిధిలోని ఏఈవో దగ్గర భూమి పట్టాదారు పాస్ పుస్తకం,ఆధార్ కార్డు,బ్యాంక్ ఖాతా బుక్ వివరాలు అందచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ప్రకటించిన 7 సన్న వడ్ల బోనస్ రకాలను రైతులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి టి. ప్రత్యూష, గ్రామ సర్పంచ్ పుల్లూరి ప్రశాంతి,ధూళికట్ట సింగిల్ విండో చెర్మెన్ పుల్లూరి వేణుగోపాల్ రావు,ఏఈఓ టీ.రాకేష్, డీల్లరు,రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలి.. ఏవో భాస్కర్

ఓదెల,ప్రభాతవార్త:

కొత్తగాపట్టాదారు పాస్ పుస్తకం వచ్చిన రైతులు వానకాలం 2026 పంటల సాగు కు పెట్టుబడి సహాయం కొరకు " రైతు భరోసా"పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి భాస్కర్ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లో కొత్తగా 117 పట్టా పాస్ పుస్తకాలు వచ్చినట్లు తెలిపారు. రైతులు ఆ గ్రామ సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారుల దగ్గర దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. రైతు భరోసా పథకం లబ్ధి పొందే వారు మళ్ళీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు అని ఏమైనా బ్యాంకు ఖాతాలు మార్చుకోవాలి అనుకునే వారు ఏఈఓ లను సంప్రదించాలని కోరారు

బాహ్య ప్రపంచమే తెలియని ఆ పల్లెకు సంబంధాలే కరువు

రోడ్డు లేనిపల్లె... ఎస్సారెస్పీ కాలువే రహదారి

వసతులకై ఎదురుచూస్తూ అర్ధ శతాబ్దం గడిచింది తరాలు మారుతున్న... ప్రభుత్వాలు మారుతున్న వారి తలరాతలు మాత్రం మారని వైనం

పాలకులు పట్టించుకోకపోవడంతో ఖాళీ అవుతున్న ఆ పల్లె కథనం



చొప్పదండి,ప్రభాతవార్త:

అరవై ఏళ్ల క్రితం ఏర్పడిన ఆ పల్లె కరీంనగర్ జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న ఇప్పటికి బాహ్య ప్రపంచంతో సంబంధాలు లేవంటే... ఎవరైనా నమ్ముతారా.. కానీ ఇది పచ్చి నిజం.. పచ్చని పంట పొలాల మధ్య చొప్పదండి మండలం రాగం పేట గ్రామపంచాయతీ ఆమ్లెట్ గ్రామమైన భీరం రాజయ్య పల్లె కథ ఇది. బీరం రాజయ్య పల్లె 50 ఏళ్ల క్రితం పచ్చని పంట పొలాల మధ్య 50 ఇల్లు నిర్మించుకొని 250 మందికి పైగా నివసిస్తూ వస్తున్నారు... కానీ ఈ పల్లె ఏళ్ల తరబడి పాలకుల నిరక్ష్యాన్నికి సాక్ష ్యంగా నిలుస్తుంది. 50 ఏళ్ల నుండి ప్రభుత్వాలు వచ్చాయి మారాయి కానీ ఈ పల్లె పరిస్థితులు మాత్రం మారలేదు. పల్లెకు పక్కనే ఎస్సా రెస్పీ డి 83 ప్రధాన కాలువ వెళ్తుంది. ప్రధాన గ్రామం రాగంపేట కావడంతో మధ్యలో ఈ ఎస్ ఆర్ ఎస్ పి కాలువ ఉండడంతో ఈ పల్లెకు ప్రత్యేకమైన రహదారి లేకపోవడంతో వీరు ప్రమాదం పొంచి ఉన్నప్పటికీ ఎస్సా రెస్పీ డి 83 కాల్వ గట్టునుండే రాకపోకలు నిర్వహించాల్సి వస్తుంది. మరో ప్రక్క రాగంపేట గ్రామానికి చెందిన రైతుల పంట పొలాలు దాదాపు సగానికి పైగా ఈ పల్లెకు ఆనుకొని ఉన్నాయి. దీంతో అటు బీరం రాజయ్య పల్లెకు చెందిన ప్రజలకు, ఇటు రాగంపేట కూలీలకు పంట పొలాలకు వెళ్లడానికి కూడా ప్రత్యేకమైన రోడ్డు లేకపోవడంతో అనునిత్యం ప్రమాదాన్ని తలపిస్తున్న కాలువ గట్టు వెంబడే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సి వస్తుంది. కొంచెం చీకటి పడితే ఇక ఆ పల్లెకు వెళ్లడం భయానకమే... ఈ పల్లె ఏర్పడి 60 సంవత్సరాలకు పైగా కావస్తున్న ఇంతవరకు సరైన రోడ్డు సౌకర్యం ఏ ప్రభుత్వం కూడా ఏర్పాటు చేయకపోవడం విచారకరం. దీంతో ఈ పల్లెకు పోవాలంటే దారి లేకపోవడంతో కేవలం కాలువ ద్వారా వెళ్లేందుకు కాలువను దాటేందుకు వరద బ్రిడ్జి మాత్రమే ఉండటంతో ఆ చిన్న బ్రిడ్జి ద్వారా పోతూ వస్తున్నారు. ఈ ప్రాంతంలో ఒక ప్రత్యేక బ్రిడ్జి నిర్మించాలని, ప్రత్యేక రోడ్డు వేయాలని ఎన్నో ఏళ్లుగా పల్లె ప్రజలు కోరుతున్నప్పటికీ ఇంతవరకు ఏ ప్రభుత్వంగానీ, ఏ ప్రజా ప్రతినిధి గాని, ఏ అధికారి గాని పట్టించుకున్న పాపాన పోలేదు. దీంతో పల్లె ప్రజలు ఇక మా గతి ఇంతేలే అంటూ కాలం వెళ్ళదీస్తూ వస్తున్నారు. ఎన్నో ఏళ్ల క్రితం ఏర్పడిన ఈ పల్లెకు ఇంతవరకు మండలంతోనైనా కనీస సంబంధాలు ఉండేలా రోడ్డు నిర్మించకపోవడంతో ఈ పల్లె ప్రజలు భయాందోళనలో బిక్కుబిక్కు మంటూ కాలం వెళ్ళదీస్తున్నారు. పల్లెకు పోవటానికి బ్రిడ్జి లేకపోవడంతో పల్లె ప్రాంతంలోని చాలామంది ఇప్పటికే ప్రక్క గ్రామాలకు వలస వెళ్లారు. కనీసం రోడ్డు లేకపోవడంతో బీరం రాజయ్య పల్లె లో ఉన్న ఆరు కుటుంబాలు ఇప్పటికే రాగంపేటకు కొందరు, చొప్పదండికి కొందరు, కరీంనగర్ కు కొందరు వలస వెళ్లారు. కొత్త తరం యువకులు ఇక్కడ ఉండడానికి ఆసక్తి చూపడం లేదు. పరిస్థితి ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో ఒకప్పుడు బీరం రాజయ్య పల్లి ఉండేది అని చెప్పుకునే పరిస్థితి వస్తుందని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఈ ప్రకృతి సౌందర్య కరమైన పంట పొలాల మధ్య ఉన్న ఈ పల్లెను, పల్లె ప్రజలను కాపాడేందుకు కాలువపై ఒక బ్రిడ్జి, ప్రత్యేకమైన రోడ్డు బీరం రాజయ్య పల్లెకు వెళ్లేందుకు వేయించాలని ఈ పల్లె ప్రజలు కోరుతున్నారు.

మా పల్లెను కాపాడండి...

బొమ్మర వేణి రవి, డ్రైవర్, బీరం రాజయ్య పల్లె



ప్రకృతి సౌందర్యాల మధ్య ఎంతో అందమైన పల్లెగా కొనసాగుతున్న మా పల్లెకు పోవడానికి ప్రత్యేకమైన రహదారిని నిర్మించండి. ఎన్నికల సమయంలో మాత్రమే మా పల్లెకు ప్రజా ప్రతినిధులు వస్తారు తప్ప ఎన్నికలు ముగిశాక మళ్ళీ ఎవరు కూడా కనిపించారు. జిల్లా కేంద్రానికి, మండల కేంద్రానికి, ఇతర గ్రామాలకు వెళ్లడానికి డి 83 కాలువ ఉండడంతో రహదారి లేక కాల్వ వెంబడే వెళ్లాల్సి వస్తుంది. పాలకులు ఇప్పటికైనా మా పల్లెకు ఒక ప్రత్యేకమైన రోడ్డును వేయించి ఆదుకోవాలి.

కాలువ ప్రయాణం అత్యంత ప్రమాదకరం...

బ్రిడ్జి నిర్మించండి గోపు దామోదర్ రెడ్డి, రైతు, బీరం రాజయ్య పల్లె



ఏళ్ల తరబడి మా పల్లెను పట్టించుకున్న వారే కరువయ్యారు. ఎంతో అందమై న వాతావరణంలో ఇళ్లను నిర్మించుకున్నప్పటికీ సౌకర్యాలు లేకపోవ డంతో ఇబ్బందులు పడుతున్నాం. ఎక్కడికి అయినా వెళ్లాలంటే తాము చీకటి పడే లోపే మా పల్లెకు చేరుకోవాలి. లేదంటే కాలు వెంబడి రావటం అత్యంత ప్రమాదకరంగా ఉంది. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, విద్యార్థుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇప్పటికైనా పాలకులు గుర్తించి కాలువపై బ్రిడ్జిని నిర్మించి మా పల్లెను ఆదుకోవాలి.

మంత్రి పొన్నం ప్రభాకర్ ఎస్ఐఆర్ పై చౌకబారు విమర్శలు మానుకోవాలి

చొప్పదండి నియోజకవర్గం లో ఎస్ ఐ ఆర్ ప్రారంభం

బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త:

చొప్పదండి నియోజకవర్గం లో గురువారం బూత్ లెవల్ అధికారులు ఓటర్ల గృహాలు సందర్శించి వారికి ఎస్ఐఆర్ ఫారంలు అందిస్తూ అవగాహన కల్పించారు. చొప్పదండి మండలం రాగంపేట గ్రామంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రాగంపేట తాజా మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణారెడ్డి తన కుటుంబ సభ్యుల యొక్క ఎస్ఐఆర్ ఫారం లు నింపి అధికారులకు తిరిగి అందజేశారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఎస్ఐఆర్ వల్ల ఓట్లు పోతాయని ఓటర్లను భయభ్రాంతులకు గురి చేయడం పట్ల అభ్యంతరం వ్యక్తం



చేశారు.ద్వితీయ శ్రేణి కాంగ్రెస్ నాయకులు ఎస్ ఐ ఆర్ కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొంటూ ఉంటే కేవలం బంగ్లాదేశీ రోహింగ్యాల ఓట్లు కాపాడటం కోసం కోసం పొన్నం ప్రభాకర్ చౌకబారు విమర్శలు చేస్తున్నారని దుయ్యబట్టారు.మహారాష్ట్రలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నాయకులు గవర్నర్ ను, మహారాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిని కలిసి ఎస్ఐఆర్ మరింత పటిష్టంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేసిన విషయం గుర్తు చేశారు. కేరళలో డూప్లికేట్ ఓట్లు తగ్గిపోవడం వలన కాంగ్రెస్ పార్టీకి మేలు జరిగిందని శశి థరూర్ పేర్కొన్నారని సుప్రీంకోర్టు ఎస్ఐఆర్ ను సమర్థిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు వేసిన పిటిషన్లు కొట్టి వేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా జరిగిన ఏస్ ఐ ఆర్ లో ఏ ఒక్క అర్హుడైన ఓటర్ తన ఓటు కోల్పోయిన దాఖలా లేదని కేవలం మరణించిన వారివి, రెండు సార్లు నమోదు అయిన డూప్లికేట్ ఓట్లు మాత్రం తగ్గుతాయని ఈ సందర్భంగా ఆయన వివరించారు.అంతేకాక ఎస్ ఐ ఆర్ లో పాల్గొనే ఎన్నికల అధికారులు బిఎల్వోలు సూపర్వైజర్లు, మండల డివిజనల్ జిల్లా స్థాయి ఎన్నికల అధికారులు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులని, మీరు ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం పని చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులని మరి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు నమోదు చేసే ఓట్లపైన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కు విశ్వాసం లేకపోవటం విడ్డూరమని సింగిరెడ్డి కృష్ణారెడ్డి ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో చొప్పదండి బిజెపి అసెంబ్లీ కన్వీనర్ పెరిక శ్రావణ్, గుండె వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలు ఆర్థిక చేయూత

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి నియోజకవర్గం లోని పలు ప్రాంతాలలో రోడ్డు ప్రమాదాలలో మృతి చెందిన మృతుల కుటుంబాలకు గురువారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేయూతనందించారు. ఈ మేరకు చొప్పదండి మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామానికి చెందిన గుంట మహేష్, గంగాధర మండలం ఉప్పర మల్యాల చిన్న లంకె దాసరి మల్లయ్య లో వేరువేరు రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వారి కుటుంబాలను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పదివేల రూపాయల చొప్పున ఇరు కుటుంబాలకు అందజేశారు. అదే ఉచిత అంబులెన్స్ సౌకర్యం కల్పించి ఎమ్మెల్యే ఉదారత చాటుకున్నారు. నియోజకవర్గంలో ఎక్కడ ఏ ప్రమాదాలు జరిగినా ప్రమాదాల బారిన పడిన కుటుంబాలను అనునిత్యం ఆదుకుంటూ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ముందుంటున్నారు.

వివాహ వేడుక మహోత్సవంలో పాల్గొన్న

రామడుగు సింగిల్ విండో చైర్మన్

రామడుగు, ప్రభాతవార్త :



కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ డాక్టర్ మాధవి దంపతుల చిన్న కుమారుడు బోయినపల్లి ప్రణయ్ రితిక ల వివాహ వేడుక రీ కన్వెన్షన్ , జన్వాడ లో జరగగా వేడుకకి బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు, రామడుగు సింగిల్ విండో చైర్మన్, వీర్ల వెంకటేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి వీర్ల కవిత లు సతీ సామేతగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

ఇందిరమ్మ ఇండ్లతో సొంతింటి కల సాకారం

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

రామడుగు, ప్రభాతవార్త : మండలం లోని కొక్కెరకుంట గ్రామంలో పైడి పల్లి ద్రావణి వెంకటేష్ ఇందిరమ్మ ఇండ్లను గురువారం నాడు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ ఇల్లు లేని పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లతో సొంతింటి కల సాకారం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జవ్వాజి హరీష్,ఎంపీడీవో రాజేశ్వరి, ఓం ప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షులు కోల రమేష్, ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్, గంగాధర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉప్పని అంజనప్రసాద్,గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని అజయ్, వేముండ్ల బిట్టు,కత్తి మధు, ఈశ్వర్ భువన్ గౌడ్ తడగొండ హనుమంతు, నరసయ్య జవ్వాజి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

యువతే దేశ భవిష్యత్తు.. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా యాంటీడ్రగ్ అవేర్‌నెస్ సదస్సు

భారీ మానవహారం, పోస్టర్ ప్రదర్శనలో ఆకట్టుకున్న విద్యార్థులు

వేములవాడ రూరల్ ప్రభాత వార్త



వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యాంటీడ్రగ్ అవేర్‌నెస్ వీక్ సందర్భంగా గురువారం ఘనంగా అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులతో భారీ మానవహారం ఏర్పాటు చేసి, "డ్రగ్స్ రహిత తెలంగాణ" లక్ష్యంగా మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సామాజిక నాటికలు, డ్రగ్స్ వల్ల కలిగే శారీరక, మానసిక దుష్పరిణామాలను కళ్లకు కట్టినట్లు చూపించాయి. యువత జీవితాలను మత్తు పదార్థాలు ఎలా నాశనం చేస్తున్నాయో వివరిస్తూ విద్యార్థులు రూపొందించిన పోస్టర్ పెయింటింగ్స్ అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ, ..విద్యార్థులు, యువత దేశ భవిష్యత్తు అని, క్షణికానందం కోసం మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను చీకటిలోకి నెట్టుకోవద్దని.. సూచించారు. డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలు ఆరోగ్యాన్ని దెబ్బతీయడమే కాకుండా చదువు, ఉద్యోగ అవకాశాలు, కుటుంబ భవిష్యత్తును కూడా నాశనం చేస్తాయని హెచ్చరించారు. చదువుకునే వయసులో విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.సమాజంలో చెడు స్నేహాలు, సామాజిక ఒత్తిళ్ల కారణంగా యువత డ్రగ్స్ వైపు మళ్లే ప్రమాదం ఉందని, ప్రతి విద్యార్థి మానసిక ధైర్యంతో మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం, రవాణా, విక్రయాలకు పాల్పడితే ఎన్డీపీఎస్ చట్టం ప్రకారం కఠిన శిక్షలు తప్పవని, అలాంటి కేసులు నమోదైతే భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు కోల్పోయే పరిస్థితి వస్తుందని వివరించారు.అలాగే సమాజంలో ఎక్కడైనా గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల విక్రయాలు, రవాణా జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే ..తెలంగాణ ఈగల్ ఫోర్స్ హెల్ప్‌లైన్ నంబర్ 8712671111.. కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.అనంతరం వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్సై వెంకటరాజం మాట్లాడుతూ యువతను పట్టి పీడిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించేందుకు గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలలు, కళాశాలల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు యువత భవిష్యత్తును కాపాడాలనే లక్ష్యంతో పోలీస్ శాఖ ఈ కార్యక్రమాలను ప్రతిష్ఠాత్మకంగా చేపడుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాజీపేట సర్పంచ్ జంకె మధు, మండల విద్యాధికారి కిషన్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీకాంత్ రావు, ఉపాధ్యాయ బృందం, పోలీస్ సిబ్బంది రాజశేఖర్, సతీష్, విద్యార్థులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎస్ఐఆర్‌పై కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ టౌన్ ప్రభాత వార్త

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఏఐసీసీ, పీసీసీ పిలుపు మేరకువేములవాడ అర్బన్ మండలం చింతల్టన గ్రామంలో బూత్ లెవల్ ఏజెంట్లకు నిర్వహించిన అవగాహన సమావేశానికి ప్రభుత్వ విప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారుఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, గతంలో 2002లో చేపట్టిన ఓటరు జాబితా సవరణ కార్యక్రమం తరహాలోనే ప్రస్తుతం ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. బీఎల్ఏలు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు...ప్రతి ఓటరు తమ ఓటు పేరు బీఎల్ఓల వద్ద ఉన్న ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని, కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు సామాజిక బాధ్యతగా గ్రామాల్లో ప్రజలకు ఓటరు జాబితాపై అవగాహన కల్పించాలని తెలిపారు..ఎన్నికల సంఘం అనుమానాస్పద లేదా పరిశీలన జాబితాలో చేర్చిన ఓట్లకు సంబంధించి ఆయా ఓటర్లకు బీఎల్ఏలు సమాచారం అందించాలని అన్నారు. ఓటరు



జాబితాలో ఏదైనా కారణంతో పేరు లేకపోతే, సంబంధిత దరఖాస్తు ఫారాన్ని నింపి గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులకు సమర్పించేలా ప్రజలకు మార్గనిర్దేశం చేయాలని సూచించారు..ప్రశ్నించే గొంతులను అణచివేసేందుకు ప్రతిపక్షాలకు చెందిన ఓట్లను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. బెంగాల్, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో బీజేపీకి నచ్చని వారి ఓట్లను లక్షల సంఖ్యలో తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. తెలంగాణలో కూడా సుమారు 80 లక్షల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు.ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ నిరక్ష్యం చేయకుండా తమ ఓటు జాబితాలో ఉందో లేదో వెంటనే తనిఖీ చేసుకోవాలని, ఓటు హక్కును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

మాదకద్రవ్యాలకు విద్యార్థుల దూరంగా ఉండాలి

ఎస్సై రమేష్

చందుర్తి / ప్రభాతవార్త విద్యార్థులు మాదకద్రవ్యాల బారిన పడితే కుటుంబ సంబంధాలు తెగిపోతాయని, వాటికి దూరంగా ఉండాలని చందుర్తి ఎస్సై జిల్లెల రమేష్ అన్నారు.విద్యార్థుల్లో చట్టాలపై అవగాహన పెంపొందించడంతో పాటు మాదకద్రవ్యాల నిర్మూలన లక్ష్యంగా చందుర్తి పోలీస్ స్టేషన్ ఆవరణలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థుల కోసం ప్రత్యేక ఓపెన్ హౌస్ కార్యక్రమం గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గంజాయి వంటి మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టివేస్తాయని, క్షణిక ఆనందం కోసం తీసుకునే తప్పు నిర్ణయాలు జీవితాలను నాశనం చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు.డ్రగ్స్ బారిన పడితే విద్య, ఆరోగ్యం, కుటుంబ సంబంధాలు, సామాజిక జీవితం తీవ్రంగా దెబ్బతింటాయని వివరించారు.అలాగే మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలను అరికట్టేందుకు పోలీసులు సీసీ కెమెరాలు, డిజిటల్ మానిటరింగ్, సైబర్ నిఘా, ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్,



అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు విద్యార్థులకు వివరించారు.పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలను సందర్శించిన విద్యార్థినులు అక్కడి పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించి, పోలీసుల విధులు, బాధ్యతలు, ప్రజా భద్రత కోసం తీసుకుంటున్న చర్యల గురించి తెలుసుకున్నారు. పోలీసులతో ముఖాముఖి నిర్వహించి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,పోలీసు సిబ్బంది విద్యార్థినులు పాల్గున్నారు.

వేములవాడ వార్త

అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో పుస్తె మట్టెల పంపిణీ

చందుర్తి / ప్రభాతవార్త



చందుర్తి మండల కేంద్రంలో అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి చెందిన తోట మనిషా వివాహానికి గురువారం పుస్తె మట్టెలు, నూతనవస్త్రాల ను అయ్యప్ప సేవాసమితి సభ్యులు సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ చేతుల మీదుగా పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చందుర్తి అయ్యప్ప సేవా సమితి గత కొన్ని సంవత్సరాలుగా నిరుపేదల వివాహాలకు పుస్తె మట్టెలను అందజేయడం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి సభ్యులు షిర్డీ మల్లేశం,మర్రి శ్రీనివాస్, సిరికొండ కనుకయ్య, మేడిశెట్టి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు

యువత మత్తు పదర్థాలకు దూరంగా ఉండాలి

సీఐ రవీందర్

రుద్రంగి ప్రభాత వార్త :



యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉం టూ క్రమశిక్షణతో ఉన్నత భవిష్యత్తును పొం దాలని సీఐ రవీందర్ అన్నారు. గురువారం రుద్రంగి మండలంలో మాద కద్రవ్యాల నిర్మూలన కోసం కేరళ స్కూల్ విద్యార్థులతో కలిసి సీఐ రవీందర్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా చౌక్ నుండి పోలీస్టేషన్ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే నష్టం వివరించి మత్తు పదార్థాల నిర్మూలాన కోసం విద్యార్థులచే సీఐ ప్రతిజ్ఞ చేయించారు. సీఐ మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాలకు చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలని ఆరోగ్యకరమైన జీవితం పెంపొందించుకోవాలని, యువత గంజాయి, కొకైన్, ఆల్కహాల్ బారిన పడకూడదని మండలంలో ఎక్కడైనా గంజాయి అమ్ముతున్నట్లు తెలిస్తే 1908 కి గాని పోలీస్ లకు గాని సమాచారం అందించాలని కోరారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాల నిర్మూలానే లక్ష్యంగా పోలీస్ శాఖ కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రవీందర్, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ టౌన్ ప్రభాత వార్త

పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు..రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో నిర్వహిస్తున్న సామూహిక ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో భాగంగా వేములవాడ అర్బన్ మండలం చింతల్టన, గ్రామంలో జరిగిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశాల కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేశారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పేదల సొంతింటి



కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు..

విధి నిర్వహణలో అప్రమత్తత అవసరం

త్రైపాక్షిక సమావేశంలో డిఎంఎస్ వెల్లడి

రామగిరి ప్రభాతవార్త



ఉద్యోగులు ఎల్లప్పుడూ అప్రమత్తతో విధులు నిర్వహించాలని హైదరాబాద్ రీజియన్2 డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (మైనింగ్) డాక్టర్ సాగేష్ కుమార్ మాధవన్ రామచంద్రన్ అన్నారు.రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని సి.ఎన్.సి.ఓ.ఎ క్లబ్ నందు గురువారం గుర్తింపు సంఘం (ఎఐటియుసి) డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై.వి.రావు అధ్యక్షతన నిర్వహించిన 20వ ఏరియా స్థాయి త్రైపాక్షిక భద్రత సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో భాగంగా ముందుగా ఎస్ ఎం ఎస్ ప్లాంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ జి.శంకర్ గత త్రైపాక్షిక సమీక్షా సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఏరియాలో, అదేవిధంగా సింగరేణి సంస్థ వ్యాప్తంగా గత కొద్ది సంవత్సరాలుగా జరిగిన వివిధ రకాల ప్రమాదాల గణాంకాలు తెలియజేశారు. ఏరియాలో ప్రమాదాలు జరగకుండా భద్రతా పరంగా వివిధ గనులు, విభాగాలలో తీసుకుంటున్న చర్యలను ఎస్వోటు జియం బండి సత్య నారాయణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. తదుపరి వివిధ గనుల వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు వారి తనిఖీలో దృష్టికొచ్చిన విషయాలను తెలియజేశారు. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ తరఫున హాజరైన అధికారులు మాట్లాడుతూ వారి తనిఖీలో దృష్టికొచ్చిన అంశాలు తెలియజేసి, పలు సలహాలు, సూచనలు ఇచ్చారు.అనంతరం రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా కొలిపాక నాగేశ్వరరావు లు మాట్లాడుతూ డి.జి.ఎం.ఎస్. అధికారులు అందించిన సూచనలు తప్పకుండా పాటిస్తామని, భద్రతాపరంగా లోటు పాట్లు రాకుండా చూస్తామని, అందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసుకొని చర్యలు తీసుకుంటామని తెలిపారు. తదుపరి గనుల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు మాట్లాడుతూ వారి రోజూ వారి విధి నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు లేవని, పని ప్రదేశాల్లో ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ప్రాతినిధ్య సంఘం ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్ మాట్లాడుతూ భద్రతా పరంగా యాజమాన్యం తీసుకునే నిర్ణయాలకు వారి సహకారం తప్పకుండా ఉంటుందని అన్నారు. ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలను యాజమాన్యం దృష్టికి తీసుకొచ్చారు. రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ యం.మల్లయ్య, రెస్క్యూ విభాగం జనరల్ మేనేజర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సింగరేణి సంస్థను ప్రమాద రహిత సంస్థగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం డి.ఎం.ఎస్.(మైనింగ్) డాక్టర్ సాగేష్ కుమార్ మాధవన్ రామచంద్రన్ మాట్లాడుతూ భద్రత పట్ల నిరక్ష్యం చేయొద్దని, పని ప్రదేశాలను ఎప్పటికప్పుడూ తనిఖీ చేస్తూ ప్రమాదాల నియంత్రణ కోసం తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. భద్రత విషయంలో వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ల పాత్ర కీలకమని, విషయాలను యాజమాన్యం దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రమాదరహిత వాతావరణం కోసం ప్రతీ ఒక్కరూ పాటుపడాలన్నారు. ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా సదుపాయాలపై దృష్టి పెట్టాలని, సౌకర్యాలలో ఎలాంటి లోటు పాట్లు తలెత్తకుండా చూడాలని, అందరు కలిసి కట్టుగా విధులు నిర్వహిస్తున్న జీరో హామ్ ఎలాంటి ప్రమాదం జరుగకుండా ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలని సూచించారు. అనంతరం గుర్తింపు సంఘం (ఎఐటియుసి) డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై.వి.రావు అధ్యక్షోపన్యాసం చేస్తూ ఉద్యోగులందరూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ భద్రతతో కూడిన విధులు నిర్వహించాలని కోరారు. భద్రత విషయంలో యాజమాన్యం ఎల్లప్పుడూ ముందుంటుందని, గత ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో అలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నూతనంగా ఉద్యోగంలో చేరుతున్న ఉద్యోగులు అధికారులు, సూపర్వైజర్ల సూచనలు తప్పకుండా పాటించాలన్నారు. ఉద్యోగుల భద్రత పట్ల నిరక్ష్యం చేయకుండా, ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. సమావేశంలో డిడియంయస్ (మైనింగ్) దీపక్ కుమార్ ప్రభాకర్, డిడియంఎస్ (ఎలక్ట్రికల్) కోమల్ చౌదరి, డిడిఎంఎస్ (మెకానిక్) డాక్టర్ కౌశిక్ సేన్ గుప్తా, ఎస్వోటుజియం లు బండి సత్యనారాయణ, యం.రామ్మోహన్, ఏరియా ఇంజినీర్లు ఉదయ భాస్కర్, దూప్ సింగ్, ప్రాజెక్ట్ ఆఫీసర్లు రాజశేఖర్, ప్రవీణ్ వి ఫాటింగ్, వివిధ గనుల మేనేజర్లు, ప్రాజెక్ట్ ఇంజనీర్లు, విభాగాల అధిపతులు, అధికారులు, సేఫ్టీ ఆఫీసర్లు, సంక్షేమ అధికారులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, మహిళా ఉద్యోగులు, కాంట్రాక్టర్ల ప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు, ప్రాజెక్ట్, పిట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.



ఓటర్ల జాబితా ప్రక్రియ పారదర్శకంగా ఉంచాలి

ఆర్డిఓ సురేష్

మంథని ప్రభాతవార్త:



ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని మంథని ఆర్డిఓ సురేష్ తెలిపారు. గురువారంమంథని మున్సిపాలిటీ పరిధిలోని 2వ, 13వ వార్డులలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ ఓటర్లతో మాట్లాడి వారి సందేహాలను నివృత్తి చేశారు. అలాగే ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని బీఎల్వోలకు తగిన సూచనలు జారీ చేశారు.ఓటర్ల వివరాల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియను నిబంధనల ప్రకారం నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఆరిపోద్దిన్, మున్సిపల్ కమిషనర్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల క్లరికల్ పొరపాటు వల్లే నిషేధిత జాబితాలోకి భూమి

బాధితుడు కాసర్ల లక్ష్మ ణ నరసింహారెడ్డి

సర్వే నివేదికలలో పట్టా భూమిగా నిర్ధారణ

ముత్తారం, ప్రభాతవార్త: మాన్యువల్ రికార్డులను డిజిటలైజ్ చేసే సమయంలో అధికారులు చేసిన క్లరికల్ పొరపాటు వల్లే తమ పట్టా భూమి నిషేధిత జాబితాలో (22ఎ) చేరిందని బాధితుడు కాసర్ల లక్ష్మ ణ నరసింహారెడ్డి ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ముత్తారం మండలం ఓడేడు గ్రామ పంచాయతీ పరిధి వెంకటేశ్వర్లపల్లి సర్వే నెంబర్ 402 లోని భూమిపై వస్తున్న వివాదాలపై బాధితుడు కాసర్ల లక్ష్మ ణ నరసింహారెడ్డి స్పష్టత ఇచ్చారు. 1950 నుండి తమ వంశపారంపర్యంగా వస్తున్న పట్టా భూమి ఇదని, దీనికి సంబంధించి పాత పాస్ పుస్తకాలతో పాటు కొత్త ధరణి పాస్ బుక్ కూడా తమ వద్దే ఉందని అన్నారు. 1976 ల్యాండ్ సీలింగ్ చట్టం ప్రకారం తమ భూమి నుండి 26 ఎకరాల 29 గుంటల అదనపు భూమిని



ప్రభుత్వం తీసుకుందని, మిగిలిన 34 ఎకరాల 30 గుంటల భూమి తమ పట్టా ల్యాండ్‌గానే కొనసాగుతోందని తెలిపారు. మొత్తం 61 ఎకరాల 19 గుంటల భూమిని నిషేధిత జాబితాలో చేర్చడంపై తాము హైకోర్టును ఆశ్రయించగా, కోర్టు ఆదేశాల మేరకు పెద్దపల్లి ఏడీ సర్వే విభాగం, తహసీల్దార్ ఎంజాయ్‌మెంట్ సర్వే నిర్వహించారని పేర్కొన్నారు. ఈ సర్వేలలో 34 ఎకరాల 30 గుంటల భూమి స్పష్టంగా తమకు చెందిన పట్టా భూమి అని, ఎలాంటి అభ్యంతరం లేదని నివేదికలు సమర్పించారని స్పష్టం చేశారు. స్థానిక సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి రాజకీయ స్వలాభం కోసం ఇదంతా సీలింగ్ భూమి అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రికార్డుల ప్రకారం తాము న్యాయబద్ధంగా ఉన్నామని, కలెక్టర్ డిజిటల్ సంతకంతో ఈ భూమిని 22ఎ జాబితా నుండి తొలగిస్తే తమ సమస్య తీరుతుందని వివరించారు.

జిల్లెల్లపల్లి ప్రాథమిక పాఠశాలలో బోర్ వెల్ ఏర్పాటు

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం జిల్లెల్లపల్లి ప్రాథమిక పాఠశాల పాఠశాలలో బోర్ వెల్ ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ గడ్డం రాజేశం బోర్‌వెల్ ఏర్పాటు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలకు, విద్యార్థులకు నీటి సమస్య పరిష్కారానికి బోర్‌వెల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముత్తారం మండల యూత్ అధ్యక్షులు వినీత్, ఉప సర్పంచ్ శ్రీవాణి ప్రవీణ్, వార్డు సభ్యులు గడ్డం గట్టయ్య, రుద్రవీణ, రేవతి శంకర్, కాంగ్రెస్ నాయకులు పన్నాల సురేష్, శ్రీకాంత్, రవితేజ, పండుల రాజయ్య, జన్ని రామచందర్, జన్య గంగారం, గడ్డం రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ లబ్ధి కోసమే అసత్య ప్రచారం

బీఆర్ఎస్ నాయకులపై మండిపడ్డ కాంగ్రెస్ నాయకులు

మంథని ప్రభాతవార్త:తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక తమ రాజకీయ లబ్ధి కోసమే వారి పైన అసత్య ప్రచారం చేస్తున్నారని మంథని కాంగ్రెస్ నాయకులు మాజీ మంత్రి జీవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గురువారం మంథని ప్రెస్ క్లబ్ లో కాంగ్రెస్ నాయకులు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆయిల్ ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ పోడ్నాల శ్రీనివాస్, మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి సెగ్గం రాజేష్, ఎలక్షన్ కమిషన్ కోఆర్డినేషన్ సభ్యులు , విద్యుత్ నియంత్రణ మండలి సభ్యులు శశిభూషణ్ కాచే, మాజీ మండల యువజన విభాగం అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ తన రాజకీయ జీవితంలో ఎదగడానికి మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు చేసిన సహకారాన్ని మరచిపోవద్దని అన్నారు. రాజకీయంగా అవకాశాలు కల్పించిన నాయకులపైనే విమర్శలు చేయడం సరికాదని పేర్కొన్నారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి రాజకీయ భవిష్యత్తుకు కాంగ్రెస్ పార్టీనే అండగా నిలిచిందని, ఎమ్మెల్యే, మంత్రి, ఎమ్మెల్సీ వంటి అవకాశాలతో పాటు వ్యక్తిగతంగా కూడా సహకారం అందించిన పార్టీని విడిచి బీఆర్ఎస్‌లో చేరడం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం వైద్య సేవలను మరింత మెరుగుపరిచే చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. పుట్ట మధుకర్ పదేపదే మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేరును ప్రస్తావించకుండా



ఒక్కరోజు కూడా గడవదని ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలో ఎవరు సాధారణ జీవితం గడుపుతున్నారో, ఎవరి ఆర్థిక పరిస్థితి ఏమిటో ప్రజలందరికీ తెలుసని అన్నారు. రాజగృహంలో నివసిస్తూ అన్ని సౌకర్యాలు అనుభవిస్తున్న వ్యక్తి పేదరికం, పుట్టుమచ్చలు, వ్యక్తిగత అంశాలపై వ్యాఖ్యలు చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. వరి కొనుగోళ్ల విషయంలో కూడా బీఆర్ఎస్ నాయకుల విమర్శలను వారు ఖండించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ధాన్యం కొనుగోళ్లలో జాప్యం జరిగేదని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల నుంచి వేగంగా ధాన్యం కొనుగోలు చేస్తోందన్నారు. గత రెండు సంవత్సరాలతో పోలిస్తే ఈ ఏడాది మంథనిలో లక్ష క్వింటాళ్లకు పైగా అదనంగా ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. బీఆర్ఎస్ నిర్వహించిన బీఎల్ఏ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు గోటికార్ కిషన్ జి, అరెంద గ్రామ సర్పంచ్ జాడి రామస్వామి, బీసీ నాయకులు అయిలి శ్రీనివాస్, యువజన విభాగం మండల అధ్యక్షుడు సాధుల శ్రీకాంత్, నాయకులు బొడ్డు శ్రీను, ఇసంపల్లి శ్రీనివాస్, ఎస్సీ సెల్ నాయకులు రాకేష్, సోషల్ మీడియా ఇన్చార్జి ఆరేళ్ళి కిరణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మత్తు రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం

'నషా ముక్త్ భారత్ అభియాన్'లో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవగాహన

గొల్లపల్లి, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'నషా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని ఎస్సై ఎం. కృష్ణసాగర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం విద్యార్థులకు మత్తు పదార్థాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు అయిన యువత మత్తు పదార్థాలకు బానిసలైతే కుటుంబాలకే కాకుండా సమాజానికే ప్రమాదమని హెచ్చరించారు. క్షణిక ఆనందం కోసం మత్తు పదార్థాల వైపు మళ్లడం జీవితాలను నాశనం చేస్తుందని, విద్యార్థి దశలోనే అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.మత్తు పదార్థాల వినియోగం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు నేరప్రవర్తనకు దారితీసే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీసులు,



సమాజం సమిష్టిగా కృషి చేసినప్పుడే మత్తు పదార్థాల నిర్మూలన సాధ్యమవుతుందని అన్నారు. యువతలో చైతన్యం పెంపొందించడం ద్వారానే నషా ముక్త్ భారత్ లక్ష్యం నెరవేరుతుందని తెలిపారు.ఎక్కడైనా మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగం జరుగుతున్నట్లు తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యవంతమైన, బాధ్యతాయుతమైన జీవనశైలిని అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానఅధ్యాపకులు ఏనుగుల మల్లయ్య,అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మొహర్రం వేడుకల్లో సందడి.. గ్రామాల్లో పీర్ల ప్రతిష్టాపన

పులి వేషధారణలతో అలరించిన యువకులు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

మొహర్రం పండుగ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో భక్తి, ఉత్సాహ వాతావరణం నెలకొంది. గ్రామ కూడళ్లలో పీర్లను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఐదు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాల్లో గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో పాల్గొంటుండగా, శుక్రవారం సంప్రదాయం ప్రకారం సమీప చెరువుల్లో పీర్ల నిమజ్జనం చేపట్టనున్నారు.మొహర్రం ఉత్సవాల్లో భాగంగా మండలం లోని పలు గ్రామాల్లో పులి వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. యువకులు పులి వేషాలు ధరించి డప్పు చప్పుళ్ల నడుమ గ్రామంలోని వీధులు, దుకాణ సముదాయాలు, గృహ సముదాయాల వద్దకు చేరుకుని విన్యాసాలు చేస్తూ సందడి సృష్టిస్తున్నారు.



చిన్నారులు, మహిళలు, గ్రామస్థులు పెద్ద ఎత్తున వీటిని వీక్షిస్తూ ఉత్సాహంగా పాల్గొంటున్నారు.మండలంలోని చిలువకోడూరు గ్రామంలో నలుగురు యువకులు పులి వేషధారణలో నృత్యాలు చేస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. డప్పుల మోతకు అనుగుణంగా వారు చేసిన విన్యాసాలు గ్రామస్థులను అలరించాయి. పులి వేషాల ప్రదర్శనతో గ్రామంలో పండుగ వాతావరణం మరింత ఉట్టిపడింది.మొహర్రం ఉత్సవాలు గ్రామీణ ప్రాంతాల్లో మతసామరస్యానికి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్నాయని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఐదు రోజుల వేడుకలు నేటి తో ముగియనున్నాయి.

నిరుద్యోగ యువతను విస్మరిస్తున్న కాంగ్రెస్ సర్కార్

బిజెపి ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కొమ్ము రాంబాబు యాదవ్



ఎండపల్లి ప్రభాతవార్త తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువతను కాంగ్రెస్ సర్కార్ పూర్తిగా విస్మరించిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ధర్మపురి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు యాదవ్ ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలన్నీ రేవంత్ రెడ్డి సర్కార్ అటకెక్కించిందని పేర్కొన్నారు. గాంధీ భవన్ సాక్షిగా జీవో నం.46 ను సవరించి, ఉద్యోగ అవకాశాల్లో వయోపరిమితి పెంచుతామని చెప్పిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదని అన్నారు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని మోసపూరిత హామీలిచ్చి గద్దెనెక్కిన రేవంత్ సర్కార్ నిరుద్యోగ యువతను పూర్తిగా విస్మరించిందని వాపోయారు. గత రెండేళ్ల నుండి ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం పడిగాపులు కాస్తూ ఇంటికి దూరంగా పట్టణాల్లో అద్దె ఇళ్లలో ఉంటూ పుస్తకాలతో కుస్తీ పడుతున్న యువత ఆశలపై నీళ్లు చల్లి ప్రభుత్వం అన్యాయం చేయడం దారుణమన్నారు. రాష్ట్రంలో సుమారుగా 30 లక్షలకు పైగా ఉన్న నిరుద్యోగులకు ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్ లు జారీ చేసే వరకు నిరుద్యోగ యువతకు మద్దతుగా బిజెపి పక్షాన పోరాటం చేస్తామని ఈ సందర్భంగా రాంబాబు యాదవ్ తెలిపారు.

ఆడపిల్ల వివాహానికి ప్రోత్సాహక బహుమతిగా రూ.5 వేలు అందజేత

ధర్మపురి,ప్రభాతవార్త.



మున్సిపల్ పరిధిలోని 13 వార్డ్ కు చెందిన ఒజ్జల భానుజా వివాహం నాలుగు రోజుల క్రితం మహేందర్ తో జరగగా,వార్డ్ కౌన్సిలర్ చీపిరిశెట్టి రాజేష్ బుధవారం భానుజా ఇంటికి వెళ్లి ప్రోత్సాహక బహుమతిగా రూ.5016 అందజేశారు.ఎన్నికల్లో వార్డు కౌన్సిలర్ గా తాను గెలిస్తే,వార్డు పరిధిలోని ఆడపిల్లల వివాహానికి మేనమామ కట్నం గా భావిస్తూ, ప్రోత్సాహక బహుమతి కింద రూ.5016 అందజేస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం ఇట్టి రూపాయలను అందించి, నూతన జంటను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వార్డుకు చెందిన నాయకులు వాసు, రాము, భాస్కర్, సత్యనారాయణ, కృష్ణ, విలాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం

ముఖ్య అతిథిగా విచ్చేయనున్న మంత్రి అడ్లూరి ఎమ్మెల్యే సంజయ్ కుమార్.మండలంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

బీర్ పూర్ ప్రభాత వార్త.జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లో నేడు తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అధికారికంగా పర్యటించనున్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో వారు పాల్గొననున్నారు.మంత్రి, ఎమ్మెల్యేలు మొదట బీర్పూర్ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని సందర్శించి, ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి అనంతరం మండల కేంద్రంలో రూ. 1 కోటి 50 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ప్రైమరీ హెల్త్ సెంటర్ ను వారు అధికారికంగా ప్రారంభించనున్నారు.అభివృద్ధి పనుల ప్రారంభం తర్వాత, రోళ్ళ వాగు ప్రాజెక్టును వారు నేరుగా సందర్శించి, పనుల పురోగతిని పరిశీలించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా చేపట్టే అభివృద్ధి పనుల ద్వారా మండల ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

ధర్మపురి వార్త

ఇల్లు కూలిపోయిన బాధితుడి కుటుంబానికి రూ.10 వేలు సాయం

ధర్మపురి,ప్రభాతవార్త



రెండు రోజుల క్రితం కురిసిన వర్షానికి ధర్మపురి పట్టణానికి చెందిన బిజెపి కార్యకర్త ఆసం సురేష్ ఇల్లు కూలిపోవడంతో బిజెపి రాష్ట్ర నాయకులు దామెర రాం సుధాకర్ రావు గురువారం రూ.10 వేలు సాయం అందించారు. స్థానిక బిజెపి నాయకులతో కలిసి సురేష్ ఇంటికి వెళ్లి,వారి కుటుంబాన్ని పరామర్శించి ఇట్టి సాయాన్ని అందించారు. బాయతుడు కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట బిజెపి నాయకులు గాజు భాస్కర్, కుమ్మరి తిరుపతి, పిల్లి శ్రీనివాస్, బెజ్జాలపు లవన్,పవన్,సూరజ్,శివ సాయి తదితరులు పాల్గొన్నారు.

మండలంలో 'సర్' ప్రక్రియ ప్రారంభం

లక్ష్మీపూర్‌లో గ్రామస్తులకు అవగాహన



గొల్లపల్లి, ప్రభాతవార్త : ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం గురువారం నుంచి మండల వ్యాప్తంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో బీఎల్‌వోలు స్వప్న, తిరుమల గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపులు, చిరునామా సవరణలు తదితర అంశాలపై గ్రామస్తులకు వారు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటరు వివరాలను సరిచూసుకుని అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా కొత్తగా 18 ఏళ్ల పూర్తిచేసుకున్న యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని అవగాహన కల్పించారు.ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించడంతో పాటు అవసరమైన పత్రాల గురించి కూడా గ్రామస్తులకు తెలియజేశారు. ఓటర్ల జాబితా ఖచ్చితత్వం కోసం ప్రతి ఒక్కరూ బీఎల్‌వోలతో సహకరించాలని కోరారు.ఈ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం మండలంలోని అన్ని గ్రామాల్లో కొనసాగనున్నట్లు అధికారులు తెలిపారు.

వాహనదారులు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

ఎస్సై కొట్టే ప్రసాద్

రామగిరి ప్రభాతవార్త ప్రతి వాహనదారులు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని ప్రతి ఒక్క వాహనల డాక్యుమెంట్లుతప్పనిసరిగా వెంట ఉండాలని కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ అన్నారు. పెద్దపల్లి మంథని ప్రధాన రహదారి కమాన్ పూర్ ఆదివార కమాన్ వద్ద గురువారం భారీ ఎత్తున వాహనాలను తనిఖీ చేశారు. దారి గుండా వచ్చే ప్ర తి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి వాహనాల డాక్యు మెంట్లను పరిశీలించారు. ఎస్ఐ మాట్లాడుతూ ఇటీవలే వాహనాల దొంగతనా లు పెరిగిపో తున్నాయని, దీని నివారణ కొరకు ప్రతి వాహనాన్ని తనిఖీ చేయడం జరుగుతుం దన్నారు. ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలని, కారు వాహనదారులు తప్పనిసరిగా సీటు బెల్టు ధరించాలని, వాహనాల డాక్యుమెంట్లను వెంట ఉంచుకోవాలని అన్నారు. నంబర్ ప్లేట్లను పూర్తిగా పెట్టు కోవాలని లేనియెడల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. ఈ తనిఖీల్లో ఏఎస్ఐ ఖలీల్ ఖాన్, చిందం మల్లయ్య పాల్గొన్నారు.

డ్రగ్స్ లేని సమాజాన్ని నిర్మిద్దాం

ప్రతి ఒక్క విద్యార్థి యాంటీ డ్రగ్స్ వారియర్‌గా పనిచేయాలి

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





యువత సమాజం నుంచి మంచి విలువలను మాత్రమే నేర్చుకోవాలని, చెడు వ్యసనాలు మరియు మాదకద్రవ్యాల బారిన పడి తమ భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని గురువారం జగిత్యాల పట్టణంలోని వాసవి గార్డెన్స్‌లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, డ్రగ్స్ వ్యక్తిగత ఆరోగ్యాన్నే కాకుండా కుటుంబ వ్యవస్థను, సామాజిక విలువలను మరియు దేశ భవిష్యత్తును కూడా దెబ్బతీస్తాయని అన్నారు. యువత జీవితంలో విజయాలను సాధించాలంటే క్రమశిక్షణ, పట్టుదల, కఠోర శ్రమ అనే మూడు సూత్రాలను పాటించాలని సూచించారు.కొంతమంది యువకులు ఆసక్తి, స్నేహితుల ఒత్తిడి లేదా తప్పుడు ప్రచారాలకు ఆకర్షితులై డ్రగ్స్ వైపు మొగ్గు చూపుతున్నారని, అలాంటి నిర్ణయాలు జీవితాన్ని చీకటిలోకి నెట్టివేస్తాయని హెచ్చరించారు. "డ్రగ్స్‌లో మొదటి అడుగు సరదాగా ప్రారంభమవుతుంది.. చివరి అడుగు జీవితాన్ని నాశనం చేస్తుంది" అని పేర్కొన్నారు.డ్రగ్స్ వ్యాపారులు యువతనే లక్ష్యంగా చేసుకుని "ఒక్కసారి ప్రయత్నించు.. ఏం కాదు" లేదా "ఇది ఫ్యాషన్" అంటూ మోసం చేస్తున్నారని, అలాంటి వ్యక్తులు మరియు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఎవరైనా డ్రగ్స్ ఆఫర్ చేసినా, వారు ఎంత సన్నిహితులైనా ధైర్యంగా "నో" చెప్పాలని, ఆ ఒక్క నిర్ణయం జీవితాన్ని పెద్ద ప్రమాదం నుంచి కాపాడుతుందని తెలిపారు.జిల్లా పోలీసు శాఖ మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించిందని, డ్రగ్స్ విక్రయాలు, రవాణా మరియు వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి డ్రగ్స్‌కు నో చెప్పండి – జీవితానికి ఎస్ చెప్పండి" అనే నినాదంతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై వీడియోల ద్వారా అవగాహన కల్పించారు. డ్రగ్స్ నివారణలో యువత పాత్రపై ఎస్పీ అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్ ఐపీఎస్, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి,ఇన్‌స్పెక్టర్ లు శ్రీనివాస్, కరుణాకర్, ఎస్.ఐ లు మల్లేశం, కుమారస్వామి, సదకర్, సుప్రియా మరియు ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

- వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ఎల్లారెడ్డిపేట సామాజిక ఆరోగ్య కేంద్రంలో తనిఖీ

ఎల్లారెడ్డిపేట, జూన్ 25,ప్రభాత వార్త



సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా కలెక్టర్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, ఔట్ పేషెంట్ రిజిస్టర్, ల్యాబ్, మందులు ఇచ్చే గది, ఇన్ పేషెంట్ వార్డు పరిశీలించి.. రోగులతో మాట్లాడి సేవలపై ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని సూచించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై వివరించాలని పేర్కొన్నారు. నీటిని కాచి చల్లార్చిన తర్వాత తాగేలా అవగాహన కల్పించాలని తెలిపారు. వ్యాక్సినేషన్ వంద శాతం పూర్తి చేయాలని, గర్భిణులకు క్రమం తప్పకుండా అన్ని పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు.

వడ్లు పాయే..పైసలు రావాయే

- ఆందోళనలో రైతు
- వడ్ల కుంభకోణంతో రైతు అయోమయం
- కనిపించని లారీలు అందని ధాన్యం డబ్బులు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతు ధాన్యం విక్రయించారు. రోజులు గడుస్తున్నప్పటికీ ధాన్యం డబ్బులు రాకపోగా, అసలు వాళ్లు కూడా కంటికి కనిపించకుండా పోవడంతో ఆందోళనలో రైతులు ఉన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో వెలుగుచూసిన వడ్ల కుంభకోణం రైతుల్లో అనుమానాలు, ఆందోళనలు కలిగిస్తున్నాయి. ధాన్యం తరలించిన లారీల ఆచూకీపై స్పష్టత లేకపోవడం, చెల్లింపులు నిలిచిపోవడంతో రైతులు తీవ్ర అయోమయానికి గురవుతున్నారు.కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి వారాలు గడుస్తున్నా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కాకపోవడంతో వారు అధికారుల, కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ఇప్పటికే సాగు కోసం చేసిన అప్పులు, పెరిగిన పెట్టుబడుల భారం ఒకవైపు ఉంటే, ధాన్యం డబ్బులు రాకపోవడం మరోవైపు రైతులను ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టింది. ధాన్యం తరలించిన కొన్ని లారీలకు సంబంధించిన వివరాలు అందుబాటులో లేకపోవడం, ట్రాక్ షీట్ల విషయంలో నెలకొన్న సందిగ్ధత, ధాన్యం గమ్యస్థానంపై స్పష్టత లేకపోవడం రైతుల్లో ఆగ్రహానికి గురిచేస్తుంది. తమ కష్టార్జిత పంటకు ఏమైందో తెలియక రైతులు ఆందోళన చెందుతున్నారు.రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, కుంభకోణం వెనుక ఉన్న సూత్రధారులను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతులు, రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ధాన్యం బిల్లులను వెంటనే విడుదల చేసి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

మాస్ కాపీంగ్‌కు కేరాఫ్ ఈ ఇంజనీరింగ్ కళాశాల

మొబైల్ ఫోన్‌తో పరీక్ష కేంద్రంలోకి

తిమ్మాపూర్, ప్రభాతవార్త :కోర్టుల్లో ఎగ్జామినార్.ప్రాసెస్ సర్వర్, కాపీయిస్టు పోస్టులకు ఈ రోజు జరుగుతున్న అర్హత పరీక్షకు ఓ అభ్యర్థి ఏకంగా సెల్ ఫోన్ తీసుకొచ్చిన ఘటన కరీంనగర్ జిల్లాలో కలకలం రేపింది.కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ ఎం డి కాలనిలో గల శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల లో ఉదయం 9:00 గంటల నుండి 11:00 ల వరకు పరీక్ష జరిగింది.పరీక్షకు హాజరైన సిద్దిపేటకు చెందిన ఓ అభ్యర్థి తన వెంట మొబైల్ ఫోన్ తీసుకొచ్చాడు.పరిక్షా పది నిమిషాల్లో ముగుస్తుందనగా ఫోన్ తీసి పలు ప్రశ్నలకు జవాబులు వెతుకుతున్నాడు. గమనించిన ఇన్విజిలెటర్ ఫోన్ స్వాదినం చేసుకున్నాడు.ప్రశ్న పత్రం ఏమైన బయటకు పంపించాడా?.. జవాబులు ఏమైనా గుర్తించి రాశాడా?.. వంటి అంశాలను పరిశీలించారు. జిల్లా కోర్టు పరిపాలనా అధికారి మాదవి విచారణ జరిపారు. మొబైల్‌తో వచ్చిన అభ్యర్థిని పరీక్షకు అనర్హునిగా ప్రకటించినట్లుగా నిర్వ హకులు తెలి పారు. మరో వైపు భద్రతపై విమర్శలు వస్తున్నాయి. నామ మా త్రంగా తనిఖీలు చేయటం వల్లే అభ్యర్థి ఫోన్ తో పరీక్ష కేంద్రానికి వచ్చినట్లు గా ఆరోపణలున్నాయి.



నులి పురుగుల మాత్రలు పకడ్బంధీగా పంపిణీ

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : నులి పురుగుల మాత్రలు పకడ్బంధీగా పంపిణీ చేయాలి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు .పల్స్ పోలియో, నులిపురుగుల మాత్రల పంపిణీ, సీజనల్ వ్యాధుల సన్నద్ధతపై వైద్య ఆరోగ్య శాఖ, వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్సు కమిటీతో సమావేశం గురువారం జిల్లా కలెక్టర్ నిర్వహించారు. పల్స్ పోలియోపై రూపొందించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ,అధికారులు



ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ జిల్లాలో 0 నుంచి ఐదేండ్లలోపు పిల్లలు 41,147 మంది పిల్లలు ఉన్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 393 వాక్సినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని, 38 సూపర్ వైజర్లను నియమించామని వెల్లడించారు . 15 మొబైల్ టీంలు ఏర్పాటు చేశామని వివరించారు . జిల్లా లోని అన్ని మండలాల్లో ఎంపీడీఓలు, మెడికల్ అధికారులతో కలిసి యాక్షన్ ప్లాన్ సిద్దం చేసి తమ పరిధిలోని 0 నుంచి ఐదేండ్లలోపు పిల్లలందరికీ పల్స్ పోలియో వాక్సిన్ వేయించాలన్నారు .ఈ విషయమై అన్ని విద్యాలయాలలో ప్రార్ధన సమయంలో,నోటీసు బోర్డులో రాయించాలని, మహిళా సంఘాల సమావేశాల్లో దీనిపై చర్చించాలని సూచించారు.

సింగరేణిలో సమ్మె మేఘాలు

- 31 డిమాండ్లపై హైదరాబాద్‌లో మారథాన్ చర్చలు
- జూలై 10లోపు పరిష్కారానికి ప్రయత్నించాలి
- ఏఎల్‌సీ శాశ్వతి రథ్‌హామీలు లేకుంటే సమ్మె తప్పదు

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారంపై యాజమాన్యం, గుర్తింపు సంఘం ఎఐటీయూసీ మధ్య మరోసారి కీలక చర్చలు జరిగాయి. కార్మికుల 31 డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఎఐటీయూసీ ఇచ్చిన సమ్మె నోటీసు నేపథ్యంలో గురువారం హైదరాబాద్‌లో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ డా. శాశ్వతి రథ్ సమక్షంలో సుదీర్ఘ సమావేశం నిర్వహించారు.ఉదయం నుంచి గంటల తరబడి సాగిన ఈ చర్చల్లో కార్మికుల పెండింగ్ సమస్యలు, ఉద్యోగ భద్రత, సంక్షేమ పథకాల అమలు, పదోన్నతులు, ఖాళీల భర్తీ, అమలు కాని ఒప్పందాలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు సమాచారం. కార్మికుల తరఫున ఎఐటీయూసీ నాయకులు సమస్యల తీవ్రతను వివరించగా, యాజమాన్యం తన వైఖరిని వెల్లడించింది.ఇరువర్గాల వాదనలు విన్న ఏఎల్‌సీ డా. శాశ్వతి రథ్, ప్రధాన డిమాండ్లపై పరస్పర అవగాహనతో ముందుకు సాగాలని సూచించారు. జూలై 10వ తేదీలోపు సాధ్యమైనంత మేర సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని యాజమాన్యాన్ని ఆదేశించినట్లు తెలిసింది. అప్పటికీ పెండింగ్ అంశాలు ఉంటే అదే రోజు మరోసారి చర్చలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.అయితే, కార్మికుల న్యాయమైన డిమాండ్లపై యాజమాన్యం స్పష్టమైన హామీలు ఇవ్వకపోతే సమ్మెకు వెళ్లడం తప్ప మరో మార్గం ఉండదని ఎఐటీయూసీ నాయకులు స్పష్టం చేశారు. కార్మికుల హక్కులు, సంక్షేమం, ఉద్యోగ భద్రత విషయంలో రాజీ పడబోమని, అవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.చర్చల్లో ఎఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య, ఉప ప్రధాన కార్యదర్శి కే. సారయ్య పాల్గొన్నారు. యాజమాన్యం తరఫున ఏజీఎం (పర్సనల్) అజయ్‌కుమార్ హాజరయ్యారు



కోరా జాన్సన్,ఎఎన్సీలో మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవ అవగాహన

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

నగరములోని కోరా, జాన్సన్, ఎ.ఎన్.సి పాటశాలల్లో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు



అవగాహన కార్యక్రమాలను గురువారం ప్రదర్శించారు.వివిధ రకాల స్కిట్స్ చేసి ఉపన్యాసాలు ఇచ్చారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, హరికృష్ణ, సంతోష్ రెడ్డి గార్లు పాల్గొని హరికృష్ణ, సంతోష్ రెడ్డిలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 26న అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవంగా జరుపుకుంటారనీ పేర్కొన్నారు. డ్రగ్స్ వాడకంతో కలిగే భయంకరమైన దుష్పరిణామాలపై ప్రజలకు, ముఖ్యంగా యువతకు అవగాహన కల్పించడం,డ్రగ్స్ అక్రమ రవాణాను అరికట్టడం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.మత్తు పదార్థాలకు బానిసలవుతున్న యువతను, విద్యార్థులను సరైన మార్గంలో నడిపించే బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు...

శాతవాహన అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఏర్పాటు

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైందనీ ఒక ప్రకటనలో గురువారం పేర్కొన్నారు.ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అంజద్ ఖాన్ అధ్యక్షుడిగా, మీస మాధురి



ప్రధాన కార్యదర్శిగా, ఆర్. జ్ఞానేశ్వర్ రావు, కమల్ సింగ్ ఉపాధ్యక్షుడిగా, సాజిద్ పాషా కోశాధికారిగా, సంధ్య, శ్రీనివాస్ జాయింట్ సెక్రటరీలుగా బాధ్యతలు చేపట్టారు.అలాగే శ్రీకాంత్, సంతోష్, మారుతి, శేఖర్, కిషన్ సలహాదారులుగా నియమితులయ్యారనీ పేర్కొన్నారు.తమపై నమ్మకం ఉంచిన ఉద్యోగులందరికీ కృతజ్ఞతలు తెలిపిన నూతన కార్యవర్గ సభ్యులు, అందరి ఐక్యతతో సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధి దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు వర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య ఉమేష్ కుమార్, రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ లను కలిశారు. యూనివర్సిటీ అవుట్సోర్సింగ్ సిబ్బంది.నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

అండర్ గ్రౌండ్..డ్రైనేజీ పనుల పరిశీలన

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ అలుగునూర్ లో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను కార్పొరేటర్ కాల్వ మల్లేశం గురువారం పరిశీలించారు. పనులు నాణ్యతగా చేపట్టాలని అధికారులతో పాటు కాంట్రాక్టర్ కు సూచించారు. డివిజన్ లో జరుగుతున్న అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలని కోరారు. బీఆర్ఎస్ 8వ డివిజన్ అధ్యక్షుడు సల్ల మహేందర్, బొల్లాడి నరసింహారెడ్డి, సిల్ల పరశురాములు, దాసం కమలాకర్, లంక రవి, ముత్తమల్ల నిఖిల్, తొర్తి ప్రశాంత్, ఉత్తమ్ అజయ్ తదితరులు ఆయన వెంట ఉన్నారు.



హత్యా నేరంలో నిందితునికి జీవిత ఖైదు

కరీంనగర్ లీగల్, ప్రభాతవార్త:

పరిచయాలు ప్రేమగా మారి చివరికి అవి శారీరక సంబంధము వరకు వెళ్లగా తనను పెళ్లి చేసుకోవాలని ప్రియున్ని అడగడంతో ఆమె మెడకు చున్నీ బిగించి హత్య చేసిన నేరంలో నిందితుడు ఆసోడ అఖిల్ (21) కు జీవిత ఖైదు విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్ శివకుమార్ గురువారం తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం... తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామానికి చెందిన ఎడెల్లి వరలక్ష్మి (19) పోరండ్ల గ్రామానికి చెందిన ఆసోడ అఖిల్ ల పరిచయం ప్రేమగా మారింది.వారి విషయం ఇరు పెద్దలకు ఇష్టం లేకపోయినా వారు మాత్రం పెళ్లి చేసుకుందామనుకున్నారు.అందులో భాగంగా ఇద్దరు చెంజర్ల గ్రామ ప్రాంతంలోని దేవుని గుట్ట వద్ద రహస్యంగా తరచూ కలుసుకునేవారు. ఇద్దరి మధ్య ప్రేమ, శారీరక సంబంధం వరకు వెళ్ళింది. 2022 జనవరి 2న ఇద్దరు యధావిధిగా దేవుని గుట్ట వద్ద కలుసుకున్న సమయంలో పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేయడంతో వరలక్ష్మిని ఆమె చున్నిని మెడకు బిగించి చంపేశాడు. ఈ హత్య విషయం ఆరు రోజులకు బయటపడింది. ఈ సంఘటనపై మృతురాలి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా అఖిల్ తో పాటు అతని తండ్రి శ్రీనివాస్,తల్లి లక్ష్మిలపై కేసు నమోదు చేయగా అప్పటి సీఐ శశిధర్ రెడ్డి దర్యాప్తు జరిపారు. ఈ కేసులో సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ మల్యాల ప్రతాప్ విచారించారు. సాక్షాధారాలు పరిశీలించిన జడ్జి మొదటి ముద్దాయి అసోడ అఖిల్ కు జీవిత ఖైదు తో పాటు వేయి రూపాయల జరిమానా విధిస్తూ,శ్రీనివాస్,లక్ష్మిలపై నేర నిరూపణ కాకపోవడంతో వారిపై కేసుకొట్టి వేస్తూ తీర్పునిచ్చారు.

హక్కుల సాధన కొరకు రాష్ట్ర కౌన్సిల్ అత్యవసర సమావేశం

చిగురుమామిడి, ప్రభాత వార్త :

ప్రభుత్వ ఇంటర్ విద్యా పరిరక్షణ 2023 బ్యాచ్ అధ్యాపకుల హక్కుల సాధన కొరకు ఈ నెల 26న హనుమకొండలో తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ 475 రాష్ట్ర కౌన్సిల్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర కార్యదర్శి ఇల్లందుల సంపత్ కుమార్ తెలిపారు.గత 25 సంవత్సరాలుగా ఇంటర్ విద్యలో పనిచేస్తూ ఇంటర్ విద్యా అభివృద్ధికి కళాశాల అభివృద్ధికి తమ శక్తి యుక్తులు కేటాయించి కృషి చేస్తున్నామని తెలిపారు.అనేక ఉద్యమాల తర్వాత 2023లో తమను క్రమబద్ధీకరించడం జరిగిందని, కానీ కొంతమంది దుష్టశక్తులు కుట్రలు ఫలితంగా తమ ఇంక్రిమెంట్లు విషయంలో ఇతర విషయాల్లో అనేక విధాల ఇబ్బందులకు గురి చేస్తున్నారని, మూడు సంవత్సరాలు నిండినప్పటికీ ఇంతవరకు ప్రొఫెషనరీ డిక్లరేషన్ చేయలేదని అదేవిధంగా ఇంటర్ విద్య అభివృద్ధికి ప్రభుత్వం తీసుకోవాల్సిన సూచనల గురించి నేడు హనుమకొండలో టీజీవో భవనంలో తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ 475రాష్ట్ర కౌన్సిల్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలుపుతూ, ఈ సమావేశంలో ప్రభుత్వ పెద్దలు పాల్గొంటారని ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు డాక్టర్ వస్కుల శ్రీనివాస్ ,డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ పాల్గొంటారని ,తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు, రాష్ట్ర కౌన్సిలర్లు శ్రేయోభిలాషులు పాల్గొంటారని ఈ కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయవలసిందిగా రాష్ట్ర కార్యదర్శి ఇల్లందుల సంపత్ కుమార్ కోరుతున్నారు.

ముంజంపల్లి గ్రామ పాల ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షుడు పిట్టల సంపత్

మానకొండూర్, ప్రభాతవార్త :

మండలంలోని ముంజంపల్లి గ్రామ కరీంనగర్ డెయిరి పాల ఉత్పత్తి దారుల సంస్థ అధ్యక్షుడు పిట్టల సంపత్ వరుసగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు గురువారం తెలిపారు. ముంజంపల్లి గ్రామంలోని కరీంనగర్ డెయిరి పాల ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో (ఎంపీఐ) సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా చల్ల శ్రీనివాస్, గాజర్ల రమణ రెడ్డిని సంస్థ డైరెక్టర్ గా నూతనంగా ఎన్నుకున్నారు. అనంతరం పదిమంది సంస్థ డైరెక్టర్లు అందరూ కలిసి పిట్టల సంపత్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సంపత్ మాట్లాడుతూ వరుసగా రెండవసారి అధ్యక్షుడిగా తమ నియామకానికి సహకరించిన డైరెక్టర్లకు, సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జె. కుమారస్వామి, సభ్యులు పాల్గొన్నారు.



న్యూమరేషన్ ధ్రువీకరణ పత్రం స్వీకరించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి పచ్చునూర్ లో సర్ కార్యక్రమం..

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూరు మండలం పచ్చునూర్ లో గ్రామంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్)కార్యక్రమం మండల రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, అనురాధ తన స్వగ్రామమైన పచ్చునూర్ గ్రామంలో



అధికారుల నుండి న్యూమరేషన్ ధ్రువీకరణ పత్రాన్ని అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి అర్హుడైన పౌరుడు భాగస్వామి కావాలని, తమ వివరాలను సరిచూసుకుని అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఓటరు తన బాధ్యతను గుర్తించి ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ముందుగా మండలంలోని ముంజంపల్లి గ్రామంలో సర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు పార్నంద్ కిషన్, నందగిరి కనుకలక్ష్మి మ్మ రవీంద్ర చారి, మార్కెట్ చైర్మన్ మర్రి ఓదెలు, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ద్యా వ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి, తాహసిల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో వరలక్ష్మి మ్మ, కామెడీ శ్రీనివాస్ రెడ్డి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, బిఎల్ఎ లు,బి ఎల్ వో లు, తదితరులు పాల్గొన్నారు.

హోంగార్డుల బదిలీలకు మార్గదర్శకాలు విడుదబదిలీల ప్రక్రియలో పారదర్శకతకు పెద్దపీసీపీ గౌష్ ఆలం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న హోం గార్డుల వార్షిక రొటేషన్ బదిలీల ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, శాస్త్రీయంగా నిర్వహించనున్నట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం స్పష్టం చేశారు. గురువారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో హోంగార్డులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బదిలీలకు సంబంధించిన అధికారిక మార్గదర్శకాలను ఆయన విడుదల చేశారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, హోం గార్డుల బదిలీ ప్రక్రియలో పారదర్శకత, సమానత్వం, పరిపాలనా సామర్థం, సిబ్బంది సముచిత పంపిణీని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ మార్గదర్శకాలు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లు, ట్రాఫిక్ విభాగాలు, కార్యాలయాలు, ఇతర విభాగాలలో పనిచేస్తున్న హోం గార్డులందరికీ వర్తిస్తాయని పేర్కొన్నారు.

రొటేషన్ విధానం ఒకే యూనిట్‌లో ఏడాది పాటు సేవలు పూర్తి చేసుకున్న హోం గార్డులను పరిపాలనా అవసరాలకు అనుగుణంగా రొటేషన్ పద్ధతిలో బదిలీ చేయనున్నారు. గత సంవత్సరం బదిలీ కాని సిబ్బందికి ఈసారి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. వితంతు మహిళా హోం గార్డులు, తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్న వారు, మానసిక వికలాంగ పిల్లలు కలిగిన వారు , వచ్చే ఏడాది (30 జూన్ 2027) లోపు పదవీ విరమణ పొందనున్న హోం గార్డులకు నిబంధనల ప్రకారం బదిలీల నుండి మినహాయింపులు లేదా సడలింపులను పరిశీలిస్తారు. వైద్య కారణాల ద్వారా మినహాయింపులు కోరుకునే వారి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించేందుకు ఒక ప్రత్యేక వైద్య కమిటీని ఏర్పాటు చేయనున్నారు. అవసరమైన చోట్ల అదనపు సిబ్బంది ఎంపికను పూర్తి పారదర్శకంగా ఉంచేందుకు ఖిఖిద్రాఖిఖి (లాటరీ) విధానాన్ని అమలు చేయనున్నారు.

ఈ బదిలీల ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా, నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూడాలని సమావేశానికి హాజరైన పోలీస్ అధికారులను సీపీ గౌష్ ఆలం ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ రిజర్వ్ ఇన్స్పెక్టర్ రజినీకాంత్, కిరణ్ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



నాగంపేటలో ఘనంగా గ్రామ దేవతల ప్రతిష్టాపన.....

సొంత ఖర్చుతో గ్రామ దేవతలను ప్రతిష్టించిన ఇందిరా

నరసింహారెడ్డి లకు ప్రశంసల వెల్లువ...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

గ్రామంపై ఉన్న మమకారంతో గ్రామ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుని అన్ని తానై సొంత ఖర్చుతో ముందుండి భూలక్షి మ్మ, మాలక్షి మ్మ బొడ్రాయి, మధునమ్మ మహంకాళి దేవత విగ్రహ ప్రతిష్టాపన ఘనంగా నిర్వహించిన కట్కూరి ఇందిరానరసింహారెడ్డి దంపతులకు పలువురు గ్రామస్తులు ప్రశంసల జల్లు కురిపించారు.జమ్మికుంట మండలం నాగంపేట గ్రామంలో భూలక్షి మ్మ ,మహాలక్షి మ్మ, బొడ్రాయి, మధునమ్మ, మహంకాళి, విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం కట్కూరి ఇందిరా నరసింహారెడ్డి, సర్పంచ్ కప్పల పోశెట్టి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈనెల 23 మంగళవారం రోజున ఉద్ధయ ఎనిమిది గంటలకు గురు ప్రార్థన ప్రాణప్రతిష్ట సంకల్పం గణపతి పూజ రక్షాబంధనం రుత్విక్ వర్ణ యాగశాల ప్రవేశం అఖండ దీపా స్థాపన నవగ్రహ యోగిని వాస్తు క్షేత్రపాలిక సర్వోత్తమ్ దేవర దేవత ఆరాధనతో మొదలై 25 గురువారం రోజున ఉదయం ఏడు గంటల 30 నిమిషాలకు వేదస్వస్తి స్థాపన దేవత ప్రాంత కాల పూజలతో ఉదయం ఎనిమిది గంటల 41 నిమిషాలకు పేద పండితుల వేద మంత్రోచ్చనల మధ్య భూలక్షి మ్మ, మాలక్షి మ్మ, బొడ్రాయి, మధునమ్మ, మహంకాళి, దేవతల ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన యాగ మండపం దేవతాపరి ,ప్రధానం, మహా పూర్ణాహుతి, కలశోద్వాశం, ప్రతిష్ట, ముహూర్తాలకు, అభిషేకాలు, అలంకరణ ,పూజలు, మహా నివేదన, మంగళ హారతితో పాటు తీర్థప్రసాదాలను అందజేశారు. మహిళలు గ్రామస్తులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా కట్కూరి నరసింహారెడ్డి మాట్లాడుతూ: గ్రామం సుభిక్షంగా ఉండాలంటే గ్రామ దేవతలైన మహాలక్షి మ్మ భూలక్షి మ్మ బొడ్రాయి లాంటి దేవతలు గ్రామ నడిబొడ్డున ఉండాలని అప్పుడే గ్రామం సుభిక్షంగా ఉంటుందన్నారు.గ్రామంలో ఎలాంటి కీడు జరగకుండా, ప్రజలు సుఖ సంతోషాలతో చూసే దేవతలే మహాలక్షి మ్మ, భూలక్షి మ్మ, బొడ్రాయి, దేవతలని ఎన్నో ఏండ్ల కళ నేడు సాకారం అయిందని, గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండి పాడి పంటలు గోడ్డు ,గోదా, చల్లగా ఉండి వర్షాలు సమృద్ధిగా కురిసి చెరువులు కుంటలు నిండి పంటలు బాగా పండి గ్రామం మరింత అభివృద్ధి చెందాలన్నారు. గ్రామంలోని యువతకు మంచి విద్య ఉద్యోగాల్లో అవకాశం రావాలని గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆదేవతలను కోరారు. ఇంకా ఏమైనా గ్రామానికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ కొన్ని దశాబ్దాల కోరిక నేడు ఇందిరా నరసింహారెడ్డి ద్వారా గ్రామ నడిబొడ్డున మహాలక్షి మ్మ భూలక్షి మ్మ బొడ్రాయి విగ్రహాల ప్రతిష్టాపన చేసుకోవడం చాలా సంతోషకరమని నెల రోజుల నుండి ఎన్నో వ్యాయా ప్రయాసాలకు ఓర్చుకొని ఎవరికి ఏం అడగక తానే సొంత ఖర్చులతో విగ్రహాలను ప్రతిష్టాపన చేయడం గొప్ప విషయం అని నరసింహారెడ్డి సంకల్పం గొప్పదన్నారు. వారికి ఆ భగవంతుడు ఎల్లవేళలా వారిపై కృప కటాక్షాలు ఉంచాలని కోరారు. అనంతరం మాజీ ఎంపీటీసీ డాక్టర్ జగదీశ్వర్ ఇంత పెద్ద కార్యక్రమం తన సొంత డబ్బులతో నిర్వహించినందుకు గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో. సర్పంచ్ కప్పల పోశెట్టి, ఉప సర్పంచ్ సుమ లింగమూర్తి, అర్చకులు దుర్గ ప్రసాద్ శర్మ, తెల్లవారుజుల శ్రీనివాస్ శర్మ, ప్రభాకర్ శర్మ, మాజీ సర్పంచ్ చందుపట్ల స్వాతి చిన్నికృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి డాక్టర్ జగదీశ్వర్, ఇల్లందకుంట దేవస్థానం మాజీ ధర్మకర్త సంతోష్ గౌడ్,, ఆరకాల వీరేశలింగం, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇంటితో నెరవేరిన అంధుడి సొంతింటి కల

కమలాపూర్: ప్రభాతవార్త.

"ఇందిరమ్మ రాజ్యంలో పేదల కలలు సాకారమవుతున్నాయి" అనడానికి నిదర్శనంగా కమలాపూర్‌కు చెందిన అంధుడు ఎతిపతి భిక్షపతి సొంతింటి కల నెరవేరింది. హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు.కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన భిక్షపతి చదువులో ఎంతో చురుకైన విద్యార్థి. దురదృష్టవశాత్తు పదో తరగతి చదువుతున్న సమయంలో రెండు కళ్లను పూర్తిగా కోల్పోయాడు. శిథిలావస్థకు చేరిన ఇంట్లో, దారిద్ర్యంలో జీవనం సాగిస్తున్న భిక్షపతి దుస్థితిని చూసి ప్రణవ్ బాబు చలించిపోయారు. వెంటనే ఆయన ఇంటిని సందర్శించి, జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించారు.ప్రభుత్వ సాయంతో ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్న భిక్షపతి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సొంతింటి కలను నెరవేర్చుకున్నాడు. "రెండు కళ్లు లేని నాకు నీడనిచ్చిన కాంగ్రెస్ పార్టీకి, ప్రణవ్ బాబు కి జీవితాంతం రుణపడి ఉంటాను" అని ఆనందభాష్పాలతో భిక్షపతి తెలిపాడు.ఈ సందర్భంగా ఝాన్సీ రాణి మాట్లాడుతూ, "కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం పేదల కోసమే పనిచేస్తుందని మరోసారి నిరూపించాం. ప్రజలు కాంగ్రెస్ పార్టీని గుండెల్లో పెట్టుకోవాలి" అని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాట్ల రమేష్, మార్కెట్ డైరెక్టర్ సముద్రాల కృష్ణ, గూడెపు మొగిలయ్య, ఆన్‌కార్ అశోక్, పుల్ల శోభన్, జన్ను వేణు, పెరుమాండ్ల పరశురాములు, మస్నా చంద్రశేఖర్, మోటం చిరంజీవి పాల్గొన్నారు.



గ్రామదేవతల అనుగ్రహంతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి.....

మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

గ్రామ దేవతల అనుగ్రహంతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అన్నారు. జమ్మికుంట మండలంలోని నాగంపేట గ్రామంలో జరుగుతున్న శ్రీ భూలక్ష్మీ,మహాలక్షి మ్మ, నాభిశిల (బొడ్రాయి) ఉత్సవాలకు మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ హాజరయ్యారు. జమ్మికుంట పట్టణ 6వ వార్డు కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత నరేష్ దంపతులు మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ కు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అమ్మవార్లను కుటుంబ సమేతంగా పూజిస్తారని, శ్రీ భూలక్ష్మీ,మహాలక్షి మ్మ,నాభిశిల (బొడ్రాయి) అమ్మవార్ల ఆశీర్వాదంతో నాగంపేట గ్రామ ప్రజలు,జమ్మికుంట పట్టణ ప్రజలు పాడిపంటలతో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోషాలు,నరసింహారెడ్డి,కొండ కుమార్,ముంజల అనిల్, సంతోష్,వేదపండితులు కపర్తి శర్మ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ చైర్మన్ ను కలిసిన జమ్మికుంట పట్టణ వైశ్య సంఘం సభ్యులు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట పట్టణ పరిధిలో ఉన్నటువంటి వైశ్య సంఘం భవన నిర్మాణం కోసం ఒక ఎకరం భూమి ప్రభుత్వం కేటాయించిన జీవోను, అందుకు సంబంధించిన నిర్మాణం కోసం రూ 50 లక్షలు కేటాయించినా జీవో కాపీని మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)కి వైశ్య సంఘం నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణ అభివృద్ధిలో ముఖ్యులు వైశ్య కుటుంబ సభ్యులు అని మీరు ఇచ్చినటువంటి జీవో కాపీలను రెండు రోజుల్లో సంబంధిత జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తమ వంతు సహాయ సహకారాలు అందించి భవన నిర్మాణం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం నాయకులు లేంకలపల్లి శరత్, గర్రేపెల్లి వెంకన్న,యాంసాని సమ్మయ్య,యంసాని సురేష్, నందయ్య ,కృష్ణమూర్తి,అత్యుత్,రమేష్,వినయ్,శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.



దేవాలయ హుండీ ఆదాయం రూ 70,6934..

ఇల్లందకుంట, ప్రభాతవార్త:

హుజూరాబాద్ నియోజకవర్గం ఇల్లందకుంటలోని శ్రీ సీతారామ చంద్ర



స్వామి ఆలయ హుండీ ఆదాయం దేవాదాయ శాఖ పరిశీలకులు సత్యనారాయణ ఆధ్వర్యంలో లెక్కించగా రూ 70,6934 సమకూరింది. గురువారం ఆలయ సిబ్బంది, భక్తుల ఆధ్వర్యంలో 78 రోజుల హుండీలను లెక్కించగా 70,6934 వచ్చినట్లు ఈ ఓ సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మోహన్, మల్లారెడ్డి, సురేందర్, అర్చకులు వంశీధరాచార్యులు పలువురు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి మానవహారం...

ఇల్లందకుంట, ప్రభాతవార్త:

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం ఇల్లందకుంట మండల కేంద్రంలో ఎస్సై క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలనపై మానవహారం నిర్వహించారు. ఈ



సందర్భంగా ఎస్సై క్రాంతి కుమార్ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల వ్యక్తిగతంగా, కుటుంబ పరంగా మరియు సమాజానికి కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి, తమ లక్ష్యాల సాధనపై దృష్టి సారించాలని సూచించారు. గ్రామాల్లో ఎక్కడైనా మాదక ద్రవ్యాల విక్రయాలు, వినియోగం జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మానవహారం ఏర్పాటు చేసి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రజలు పలువురు పాల్గొన్నారు.

